# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) గురువారం25 జులై2024 పేజీలు : 12

Digital Edition


# ఏపీలో ఫేక్ రాజకీయం
# ఫేక్ ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్ :



ఏ రాజకీయ పార్టీ అయినా సిద్ధాంతంతో వస్తాయి కానీ ఏపీలో ఫేక్ రాజకీయం ఫేక్ ప్రచారం మాత్రమే వైసీపీ సిద్ధాంతం అని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యలు చేశారు. ఇంకా వైసీపీ అధికారంలో ఉన్నామనే భ్రమలో ఉంటూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైనాట్ 175 అని 11 సీట్లు కూడా తెచ్చుకోలేదని ఎద్దేవా చేశారు.ఏ రాజకీయ పార్టీ అయినా

సిద్ధాంతంతో వస్తాయి కానీ ఏపీలో ఫేక్ రాజకీయం ఫేక్ ప్రచారం మాత్రమే వైసీపీ సిద్ధాంతం అని హోంమంత్రి వ్యాఖ్యలు చేశారు. ఇంకా వైసీపీ అధికారంలో ఉన్నామనే భ్రమలో ఉంటూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైనాట్ 175 అని 11 సీట్లు కూడా తెచ్చుకోలేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి ఎగ్గొట్టాలనే ధర్నాలు చేస్తున్నారన్నారు. గతంలో ప్రతిపక్షాలను నోటి కొచ్చినట్లు మాట్లాడారని గుర్తుచేశారు.

## సింగరేణి సంక్షేమానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



సింగరేణి సంక్షేమానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది.. లోక్ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సింగరేణి కాలరీస్ కంపెనీ సంక్షేమానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. లోక్ సభ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో బొగ్గు మంత్రిత్వ శాఖకు సంబంధించిన అనుబంధ ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమాధానమిస్తూ సింగరేణి సంక్షేమానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తెలంగాణ ప్రజలకు, సింగరేణి ఉద్యోగులకు హామీ ఇచ్చారుసింగరేణి కాలరీస్ కంపెనీ సంక్షేమానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రైవేటీకరణ చేయబోదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. లోక్ సభ సమావేశాల్లో భాగంగా ఈరోజు ప్రశ్నోత్తరాల సమయంలో.. ఎంపీ గడ్డం వంశీ అడిగిన బొగ్గు మంత్రిత్వ శాఖకు సంబంధించిన అనుబంధ ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమాధానమిచ్చారు. సింగరేణి సంక్షేమానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తెలంగాణ ప్రజలకు, సింగరేణి ఉద్యోగులకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వాటా 49% కాగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో తెలంగాణ ప్రభుత్వం 51% వాటాను కలిగి ఉందని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి వివరించారు.ప్రైవేటీకరణ చేయాలంటే.. వాట ఎక్కువగా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకం అవుతుందన్నారు

# గిరిజన బిడ్డ ఐఐటీకి వెళ్లేలా..

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



జేఈఈలో ర్యాంకు ద్వారా పాట్నా ఐఐటీలో సీటు సాధించి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గోనేనాయక్ తండాకు చెందిన విద్యార్థిని బాదావత్ మధులతకు ప్రజాప్రభుత్వం అండగా నిలిచింది.

'ఐఐటీకి వెళ్లలేక.. మేకల కాపరిగా' అనే శీర్షికతో వార్తాపత్రికల్లో వచ్చిన కథనంపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆ పేదింటి చదువులతల్లికి తక్షణమే సహాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు గిరిజన శాఖ అధికారులు విద్యార్థిని మధులత వివరాలు తెలుసుకొని మాట్లాడి, వారి కుటుంబాన్ని బుధవారం హైదరాబాద్ కు తీసుకువచ్చారు. సచివాలయంలో గిరిజన శాఖ కార్యదర్శి శరత్ గారి ద్వారా విద్యార్థిని మధులతకు రూ 1,51,831 చెక్కును అందజేశారు.

విద్యార్థిని కోరిక మేరకు హైఎండ్ కంప్యూటర్ కొనుగోలు కోసం ఇప్పుడిచ్చిన రూ.70వేలకు అదనంగా మరో రూ.30వేలు కూడా ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని అధికారులు భరోసా ఇచ్చారు.ఆర్థిక పరిస్థితి కారణంగా ఇక చదువుకోలేనేమో అని ఆందోళన చెందుతోన్న సమయంలో స్వయంగా ముఖ్యమంత్రి గారే మీడియా ద్వారా సమస్యను తెలుసుకొని మానవత్వంతో స్పందించినందుకు సంతోషంగా ఉందని విద్యార్థిని మధులత అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని సీఎం కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ ట్రైబల్ కో-ఆపరేటివ్ ఫైనాన్షియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ట్రైకార్) ఛైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ గారు, గిరిజన శాఖ అధికారులు పాల్గొన్నారు

# అందరికీ తల్లికి
# వందనం పథకం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం వర్తిస్తుందని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ పథకంపై శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. తల్లికి వందనం పథకానికి విధివిధానాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు

ఈ పథకం ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదివే విద్యార్థులందరికీ వర్తిస్తుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ ఇస్తామని ఎన్నికల ప్రచారంలోనే చెప్పామని, ఆ మాటకు కూడా కట్టుబడి ఉన్నామన్నారు. నిబంధనలు రూపొందించేందుకు కాస్త సమయం కావాలన్నారు.ఎలాంటి లోటుపాట్లు లేకుండా రూపొందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ అంశంపై మంత్రులతో చర్చిస్తున్నట్లు చెప్పారు.

# అసెంబ్లీ వేదికగా మాటల యుద్ధం..

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



కేంద్ర బడ్జెట్?లో రాష్ట్రానికి నిధుల కేటాయింపు అంశంపై వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు వాడీవేడీగా సాగుతున్నాయి. రాష్ట్రంపై కేంద్రం వైఖరిని నిరసిస్తూ చర్చ కొనసాగింది. ఈ చర్చలో భాగంగా సీఎం రేవంత్? రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్? ప్రెసిడెంట్? కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర బడ్జెట్?లో రాష్ట్రానికి నిధుల కేటాయింపుపై తీవ్రంగా చర్చ సాగుతోంది. రాష్ట్రానికి కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అసెంబ్లీలో ముక్తకంఠంతో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అధికార విపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది. ముఖ్యంగా సీఎం రేవంత్?రెడ్డి, కేటీఆర్ మధ్య కాసేపు మాటల యుద్ధం నడిచింది.

కేటీఆర్?పై సీఎం రేవంత్? గరం.. కేంద్ర బడ్జెట్?లో నిధుల కేటాయింపుపై సీఎం రేవంత్? మాట్లాడుతూ, కేటీఆర్ అవగాహనారాహిత్యంతో సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, కీలకమైన చర్చ జరుగుతున్నప్పుడు కేసీఆర్ ఎందుకు రాలేదని సీఎం రేవంత్?రెడ్డి ప్రశ్నించారు. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ "మాకు జవాబు చెప్పండి చాలు, మీకు కేసీఆర్ అక్కర్లేదు" అని అనడంతో రేవంత్?రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, తండ్రి పేరు చెప్పుకొని తాను మంత్రిని కాలేదని, కింది స్థాయి నుంచి ఎదిగి ముఖ్యమంత్రిని అయ్యాను అన్నారు. కేటీఆర్‌ది మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నానని, అంతకంటే దారుణమని ఆయన ఎద్దేవా చేశారు. ఆ వెంటనే కేటీఆర్ స్పందిస్తూ, రేవంత్ రెడ్డి పేమెంట్ కోటాలో సీఎం అయ్యారని మేమూ అనొచ్చునని బదులిచ్చారు. దీనికి రేవంత్ రెడ్డి మళ్లీ కౌంటర్ ఇస్తూ, పేమెంట్ కోటాలో సీఎంను కాలేదని, మొన్న బీఆర్ఎస్ నేతలు దిల్లీ వెళ్లి చీకట్లో మాట్లాడుకొని వచ్చారని ఆరోపించారు.

మేం ఏం మాట్లాడాలో కూడా మీరే చెబితే ఎట్లా..? కేటీఆర్ స్పందిస్తూ 'మేనేజ్‌మెంట్ కోటాలో మంత్రి అయ్యానని సీఎం అనొచ్చా? సభా నాయకుడు అలా మాట్లాడొచ్చా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో చాలా సాధించామని కేటీఆర్ తెలిపారు. దిల్లీతత్వం ఇంతకాలానికి కాంగ్రెస్‌కు బోధపడిందని పేర్కొన్నారు. తెలంగాణ హక్కులు ఎవరు హరించినా వారి మెడలు వంచుతామన్నారు. విభజన సమయంలో తెలంగాణ హక్కుల కోసం ఎంతో పోరాడామని, మోదీ సర్కారుపై తెలంగాణ కోసం అనేక పోరాటాలు చేసినట్లు వ్యాఖ్యానించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మీకేం ఇబ్బందని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కష్టపడే ఈ స్థాయికి చేరుకున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి చిన్న వయస్సులోనే సీఎం అయ్యారని, చిన్న వయస్సులోనే సీఎం అయినందుకు రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తాము ఏం మాట్లాడాలో కూడా మీరే చెబితే ఎట్లా అని ప్రశ్నించారు. శాసించి సాధించుకోవాలని, యాచిస్తే ఏమీ రాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కేంద్రం వివక్షను ఎండగట్టడంలో తాము సహకరిస్తామని కేటీఆర్ తెలిపారు. కేంద్రం సాయం చేయకపోయినా ఎంతో అభివృద్ధి చేశామన్నారు.

## ఇండియా కూటమి పాలిత రాష్ట్రాలపై కేంద్రం చిన్నచూపు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రధాని మోదీకి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాలనపై దృష్టి పెట్టకుండా ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటే ఒంటరి అవుతారు అని మండిపడ్డారు.అభివృద్ధి చెందిన భారత్ లక్ష్య సాకారం దిశగా అడుగులేస్తోన్న కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి వార్షిక బడ్జెట్ను మంగళవారం (జులై23న) లోక్సభలో ప్రవేశపెట్టింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి బడ్జెట్ను సమర్పించారు. అయితే ఆ బడ్జెట్లో ఇండియా కూటమి పాలిత రాష్ట్రాలపై కేంద్రం చిన్నచూపు చూస్తోందని, ఆయా రాష్ట్రాల సీఎంలు కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జులై 27న ప్రధాని మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశానికి హాజరు కాకూడదని నిర్ణయించుకున్నారు.



## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//హాలియా//

నల్లగొండ జిల్లానాగార్జునసాగర్ నియోజకవర్గం.హాలియా పట్టణం.తెలంగాణ తల్లి విగ్రహం నందు.బి.ఆర్.యస్ నియోజకవర్గ నాయకత్వం అధ్వర్యంలో.తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.బి.ఆర్.యస్ పార్టీ నియోజకవర్గ నాయకత్వం మరియు తెలంగాణ ఉద్యమ నాయకుల అధ్వర్యంలో కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకల సందర్భంగా బర్త్ డే కేక్ ను కట్ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్స్ సంఘం అధ్యక్షుడు వర్ర వెంకట్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ హాలియా పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, హాలియా పట్టణ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు , పదో వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బందిలి పెద్ద సైదులు,సి.కె యూత్ అధ్యక్షులు బండి రమేష్ ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్,తెలంగాణ ఉద్యమ నాయకులు షేక్ హుస్సేన్,మూడవ వార్డ్ అధ్యక్షుడు రావుల పాటి ఎల్లయ్య, పెరుమళ్ళ రాంబాబు, నారీమల్ల శివ, జానీ( సిద్దు),పేర్ల సైదులు,బెజవాడ కృష్ణ, సితిరాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



గోపాల్ పేట:- మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కె.టి రామారావు జన్మదిన సందర్భంగా బుధవారం రోజున గోపాలపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మరియు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అధికారం లో ఉన్న లేకున్నా ప్రజల సమస్యల పై ఎప్పుడు ప్రజల తరుపున ఉంటామని ఆయన అన్నారు ఆసుపత్రి లో రోగుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో సోషల్ మీడియా మండల కన్వీనర్ శివ కుమార్, పులెందర్, ఓంకార్, యాదదిరి, మునేష్, లోకేష్, మన్సూర్, నరేందర్, బాలరాజు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో గత 10 సంవత్సరలనుండి ఉద్యోగుల కు తీరని అన్యాయం

మంచనపల్లి శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ పరిగి మండల శాఖ ప్రధాన కార్యదర్శి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, పి ఆర్ టి యు టి ఎస్ పరిగి మండల శాఖ ప్రధాన కార్యదర్శి మంచంపల్లి శ్రీనివాస్ బుధవారం నాడు ఒక ప్రకటన చేశారు, ఉద్యోగుల కు గత 10 సంవత్సరల నుండి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల కు నిరాశకు గురి చేస్తుంది, ఉన్నత ,బడా పారిశ్రామిక వేత్తలకు న్యాయం చేస్తున్న మోడీ ప్రభుత్వం కొత్త, పాత అని చెపుతూ,ఉద్యోగులకు నిరాశ కలిగించింది. నేను ఉద్యోగం లోకి ప్రవేసించినప్పటి(2010) కి( 250000) రెండు లక్షల రూపాయలు ఐటీ మినహాయింపు ఉండే, ఇప్పుడు మూడు(300000) లక్షలు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి లు రెండు ఇచ్చింది. కాన ఐటీ స్లాబ్ కేంద్ర ప్రభుత్వము మాత్రం మినహాయింపు ఇవ్వడం లేదు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ఉన్నవారికి 8 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు కూడ బీదవాల్లే , కానీ 3 లక్షల ఆదాయం ఉన్న ఉద్యోగులు మాత్రం ధనికులు గా ఉద్యోగుల ఐటీ కట్టలి ఇదెక్కడి న్యాయం,సామాన్యులకు జి ఎస్ టి ఉద్యోగులకు , ఉపాధ్యాయులకు ఐటీ తోని కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చరిస్తుంది, కాబట్టి ఒక్క సారి మన నీరసనను కేంద్ర ప్రభుత్వం నికి తెలియజేయాలి అదే విధంగా అవకాశం వచిన్నప్పుడు ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ నికి గుణపాఠం చెప్పాలని పి, ఆర్, టీ యూ,టి జి పరిగి మండల ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వన్ని డిమాండ్ చెయ్యడం జరిగిందిలి

## సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ మినిస్టర్ యంగ్ డైనమిక్ లీడర్ తెలంగాణ రాష్ట్ర యువతకు మార్గం చూపించే సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని ఇంకా తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని కోరుకుంటున్నానని అన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 24/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదిన వేడుకలు మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా కార్యకర్తలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిఎస్సి చైర్మన్ కుసుమ శరత్ మాజీ వైస్ ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, సీనియర్ నాయకులు గంట శ్యామసుందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లత లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచులు పోతు రమణారెడ్డి, అరకిల్ల ప్రసాద్, మాజీ ఎంపిటిసిలు మేకల శ్రీనివాస్, గొట్టిముక్కుల స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, శాయంపేట, పత్తిపాక, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజేందర్, పసుల ప్రవీణ్ ,టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, నాయకులు సంతోష్ రంగు మహేందర్, మేకల వెంకన్న ,దైనంపెల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు

## ఐఎఎస్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక/ కేసముద్రం జూలై / 24



దివ్యాంగుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం బాధాకరంలి హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ సివిల్ సర్వీసెస్ విభాగాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించే వెసులుబాటు గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిని స్మిత సబర్వాల్ పై క్రమశిక్షణ రహిత చర్యలు తీసుకొని తక్షణమే దివ్యాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కానీ జ్ఞానానికి సంబంధించింది ఎంత మాత్రం కాదని దివ్యాంగులలో కూడా ఎంతో గొప్ప గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారు ఉన్నారనే విషయాన్ని ఒక ఐఏఎస్ స్థాయి అధికారిని గుర్తించకపోవడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు .అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో మరియు కేంద్ర సర్వీసుల విభాగాల్లో దివ్యాంగుల రిజర్వేషన్ కోటాను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ సివిల్ సర్వీసెస్ క్రమశిక్షణ ఉల్లంఘన లు మరచి వ్యాఖ్యలు చేసిన అధికారిణి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## రాయల చంద్రశేఖర్ మరణం విప్లవోద్యమానికి తీరని లోటు

### రాయల చంద్రశేఖర్ ఆశయ సాధనకై పోరాడుదాం

### జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్

ప్రజా గొంతుక జూలై 24 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి మండలం ముకమమిడి గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సంతాప సభ పార్టీ మండల కమిటీ సభ్యులు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సంతాప సభకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూప భాస్కర్ పాల్గొని ముందుగా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించి అనంతరం సంతాప సభను ఉద్దేశించి మాట్లాడుతూ.కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మరణం విప్లవోద్యమానికి తీరని లోటు అని,రాయాలా చంద్రశేఖర్ ఆశయ సాధన కోసం పోరాడుదాం అని పిలుపునిచ్చారు.కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఖమ్మం జిల్లా,తిరుమలాయపాలెం మండలం,పిండిప్రోలు గ్రామంలో జన్మించారని,ఖమ్మంలో డిగ్రీ విద్యను అభ్యసిస్తూ,ఉన్నత విద్యను వదిలి సమాజంలోని పేద,ధనిక అంతరాలను చూసి,దోపిడీ, పీడనలను చూసి ధనిక,పేద అంతరాలు లేని,దోపిడీ,పీడనలు లేని సమ సమాజ స్థాపన కోసం కలలుగని,అందుకోసం జీవితాంతం విప్లవోద్యమానికి అంకితమై పని చేశారన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మణుగూరు,అశ్వాపురం ఏరియాలో, సత్తుపల్లి, అశ్వరావుపేట,వేలూరుపాడు ఏరియాలో పని చేశారు అని.ఇల్లెందు ఏజెన్సీలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి,ఎన్నో నిర్బంధాలను,కష్టాలను అనుభవించాడన్నారు.ఉద్యమ ప్రస్థానంలో ఎదురైన ఎన్నో నిర్బంధాలను,కష్టాలను అధిగమించి అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చాడన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా,కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ గా,అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా,సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ సభ్యులుగా,సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తూ,ప్రజాపంథా రాజకీయాల అభివృద్ధి కోసం,రైతాంగ ఉద్యమ అభివృద్ధి కోసం తన తుది శ్వాస వరకు పనిచేశారన్నారు.కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న అకాల మరణం చెందడం బాధాకరం మని అన్నారు. కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న మరణం విప్లవోద్యమానికి తీరనిలోటని,రాయల చంద్రశేఖర్ అన్న ఆశయ సాధన కోసం పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ ములకలపల్లి,అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కొర్సా రామకృష్ణ కమిటీ కార్యదర్శులు ఏం బిక్షం,డి దాసు,టీ జానుబాబు,పి ముత్యాలు ఆర్ నాగేష్,ఆర్ శ్రీకాంత్,జి బిక్షం,జి ఐలయ్య,జి కిసాన్ కే వెంకటేష్,వినోద్,గణేష్,బుచ్చయ్య,మహేష్,నగేష్,నాగరాజు,దేవల,కొండలరావు మరియు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాతున్ని పూజిస్తూ సంకష్ట చతుర్థి వేడుకలు

### గణనాథున్ని దర్శించుకుని పునీతుడైన భక్తులు

ప్రజా గొంతుక న్యూస్ / మంథని / జులై 24



గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగుతుంది. సంకష్టహర చతుర్థి సందర్భంగా బుధవారం గణనాథుని ఆలయాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. కొత్తగా చతుర్థి చేసిన వారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఒక ఆనవాయితీ. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి మోజపులు ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని మంగళవారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున రాత్రి 9 గంటల 34 నిమిషములకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయష్కారంగా శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో చెప్పబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక జులై 24 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వరావుపేట నియోజకవర్గం లో అన్నపురెడ్డిపల్లి మండలంలో మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ ఆధ్వర్యంలోఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని గణనీయంగా అభివృద్ధి చేసి,పెట్టుబడులను తీసుకు రావడంలో కేటీఆర్ ప్రత్యేక మార్క్ వేశారు తండ్రి తగ్గ తనయుడిగా,భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తున్న కేటీ రామారావు,మరింత ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు.తెలంగాణ రాష్ట్ర యువతకు రోల్ మడల్ గా నిలుస్తున్నారు అని ప్రతి యువత కె టి రామారావు ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.రాజకీయ్యంగా ఎదగాలంటే ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కోవాలని అన్ని ఆటు పోట్లకు ఓర్చుకొని ఎదగాలని మాట్లాడారు.మండల కేంద్రంలో బాణా సంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ శ్రేణులు,కార్యకర్తలు,అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి...!



**ప్రజా గొంతుక న్యూస్**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని నాగూర్ బి రైతు వేదికలో కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా కోసం ఆగస్టు 5 లోగా దరఖాస్తు చేసుకోవాలని నాగూర్ బి ఏఈవో గీత ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం రైతు వేదికలో రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జూన్ 28 - 2024 వరకు ధరణి పోర్టల్ లో రిజిస్టర్ చేసుకుని డిజిటల్ పట్టా పొందిన రైతులు భీమా పథకానికి అర్హులన్నారు. రైతు బీమాలో తప్పుల సవరణకు ఈనెల 30 తేదీ వరకు అవకాశం ఉందని అమె తెలిపారు. నాగూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చేవెళ్ల దళిత డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలి.

చేకూరి గణేష్ మాదిగ యం ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//



నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆగష్టు 26 2023 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి చేవెళ్ల దళిత డిక్లరేషన్ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న , ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే , పిసిసి హెూదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల అభ్యున్నతి కోసం 12 అంశాలను అమలు చేస్తామని అందులో భాగంగా 1) అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయం. 2) ఎస్సీలకు 3 కార్పొరేషన్లు మాదిగ మాల ఉపకులాలకు ఒకటి చొప్పున.3) ఎస్సీ లకు కాంట్రాక్టు పనులలో రిజర్వేషన్.4) ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు పెంపు.5) ఇందిరమ్మ ఇళ్లు స్థలం ఇంటి నిర్మాణానికి 6 లక్షల రూపాయలు.6) అసైన్డ్ భూములకు పట్టా కల్పించడం.మిగతా 6 అంశాలను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ కేటాయించి తక్షణమే అమలు అయ్యే విధంగా కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు... లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రం లో ఉన్న అన్ని దళిత సంఘాలను కలుపు కొని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టల సందీప్ మాదిగ జిల్లా కన్వీనర్ నారపాక అంజి మాదిగ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు నీలం మధుకు ఆహ్వానం

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 24

మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ మేడ్చల్ జిల్లా కోంపల్లి మున్సిపాలిటీ జరిగే బోనాల పండుగ ఆదివారం నాడు,రావాల్సిందిగా ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు దీనికి సానుకులంగా స్పందించిన మధు ముదిరాజ్ తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారు



## డైనమిక్ లీడర్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

## మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్ టౌన్

బి.ఆర్.యస్ పార్టీ జగిత్యాల నియోజకవర్గం రాయికల్ పట్టణ నాయకత్వం అధ్వర్యంలో వర్తక సంఘం లో

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా బర్త్ డే కేక్ ను కట్ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంల రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్ కౌన్సిలర్స్ కాంతారావు ,సువర్ణ సత్యనారాయణ ,శ్రీధర్ రెడ్డి మహేష్ గౌడ్ ,సాయికుమార్ ,కన్నాక మహేందర్ కో ఆప్షన్ సభ్యులు సోహెల్ మాజీ జెడ్పిటిసి జాదవ్ అశ్విని మండల మహిళా అధ్యక్షురాలు రాచమడుగు స్పందన సాగర్ రావు. పట్టణ యూత్ అధ్యక్షులు మొర రామ్మూర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎనుగందుల ఉదయశ్రీ లింగం గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బర్కత్ మల్లేష్ యాదవ్ కొల్లూరి వేణు మాజీ ఎంపిటిసి నాగరాజు నాయకులు సురేందర్ నాయక్ రత్నాకర్ రావు మహేష్ మోషన్ బాబా పెండేలా గణేష్ కొత్తపెల్లి ప్రసాద్ రామచంద్రం వంశీ వినోద్ రాజేందర్ గౌడ్ రొట్టె శ్రీనివాస్ అభి లక్ష్మణ్ శ్రీను రమణ యూత్ సభ్యులు హంటర్ శ్రీను శివ సంజు తదితరులు పాల్గొన్నారు



## నీర్నేముల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా మిర్యాల లక్ష్మి

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 24 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలం నీర్నేముల గ్రామ పంచాయతీ కార్యదర్శి గా మిర్యాల లక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు అనంతరం అదే గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త నోముల యాదగిరి పంచాయతీ కార్యదర్శి మిర్యాల లక్ష్మిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డు సభ్యులు చిప్పలపల్లి సత్తయ్య నోముల లలిత గ్రామ యువకులు, సుర్వి.శివ సుర్వి సత్యనారాయణ కోయగుర నవీన్ దాసరి శ్రావణ్ రాంబాబు శంకర్ వినయ్ గ్రామపంచాయతీ సిబ్బంది మారమ్మ పద్మ ఫలితాలు పాల్గొన్నారు



## వికలాంగులను అవమాన పరిచిన స్మితా సబర్వాల్, ఐ ఎ ఎస్ ని వెంటనే డిస్మిస్ చెయ్యాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్గొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం/)



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ.సకలాంగులతో పాటు వికలాంగులు కూడా సమానంగా ఉండాలని భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి సమాన హక్కుల్ని భారత రాజ్యాంగాన్ని తెలపడం జరిగిందని సమానంగా అన్ని వర్గాలకు సమానత్వంతో పని చేసే ఐఏఎస్ అధికారులలె. ఈ విధంగా మాట్లాడడం బాధాకరంగా ఉందని ఆర్థిక విద్య ఉద్యోగ సామాజిక రంగాల్లో సకలాంగుల్లో ఉండే సామర్థ్యం వికలాంగులకు కూడా సమానంగా ఉండాలని అది సాధ్యమవుతుందని వారి యొక్క ఆత్మ సైర్యాన్ని పెంపొందించే భారతదేశ సర్వీసులో ఉన్న ఐఏఎస్ అధికారి అయినా స్మిత సబర్వాల్ ఈ విధంగా మాట్లాడి వికలాంగుల సమాజాన్ని అవమానించడం సరైంది కాదని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో డిమాండ్ చేస్తున్నాము ఆమె చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకొని బహిరంగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వికలాంగుల సమాజానికి క్షమాపణ చెప్పాలని లేనియెడల మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ కూడా వికలాంగుల తో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బొజ్జ శేఖర్ బొజ్జ కృష్ణ రావులపాటి వెంకన్న బొజ్జ ఏసు తదితరులు పాల్గొన్నారు.

## కరకట్ట పనులను పరిశీలించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కునవరం రోడ్ లో నూతనంగా నిర్మించిన కరకట్ట పనులను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పర్యవేక్షించారు.దాంతో గోదావరి పెరుగుతున్నందున పనులు తాత్కాలికంగా ఆపేసి వరద భద్రాచలంలోకి రాకుండా రోడ్డును ఇసుక బస్తాలతో బ్లాక్ చేశామని ఎమ్మెల్యేకు అధికారులు తెలిపారు.దాంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు,ఎండీ. నవాబ్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పుల్లగిరి నాగేంద్ర, జమిర్,రైతులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఈ బడ్జెట్ వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యురాలు దండెంపల్లి సరోజ అన్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో కార్పొరేట్ శక్తులను , విదేశీ పెట్టుబడి దారుల సంతృప్తి పరచడం తప్ప దేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు. ఆహార ఉత్పత్తి ధరలు3.8 నుండి7.5శాతం కు పెరిగాయన్నారు. గత బడ్జెట్ లో ఆహార భద్రతకు 2,12 వేల కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్ లో 2000 వేల కోట్ల రూపాయలు తగ్గించిందన్నారు. ఈ కేటాయింపులు చూస్తే ఆహార భద్రతను పూర్తిగావిస్మరించినట్టుగా ఉందన్నారు.నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకారం రైతుల ఆత్మహత్యల కంటే గ్రామీణ పేదల ఆత్మహత్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో70% గా ఉన్న ఉపాధి కూలీలకు గత బడ్జెట్లో 86 వేల కోట్ల రూపాయలు కేటాయించారని,ఈ సంవత్సరం కూడా 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఉపాధి హామీకిరెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉందన్నారు. ఉపాధి కూలీల వేతనాల పెంపు, వ్యవసాయ కార్మికుల కూలీల పెంపు వంటిప్రతిపాదనలు బడ్జెట్ లో లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వృద్ధులు వితంతువులు, వికలాంగులకు 96 00కోట్ల రూపాయలు గత సంవత్సరం కేటాయించిన ప్రభుత్వం స్వల్పంగా 9652 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. విద్య,వైద్యానికి నిధుల కేటాయింపుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గత సంవత్సరం 54 వేలకోట్లు కేటాయించారని, ఖర్చు మాత్రం 32 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు

## కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేసిన ఫౌండేషన్ సభ్యులు

### నిరుపేద క్యాన్సర్ పేషెంట్ కి ఆర్థిక సాయం



ప్రజా గొంతుక ప్రతినిధి/రామగుండం:

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం లో భాగంగా విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాల్లహరీష్ రెడ్డి పిలుపు మేరకు ఫౌండేషన్ రామగుండం టీమ్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే గత 15 సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న 42 వ డివిజన్ కి చెందిన గూడూరి సుశీల అనే మహిళకు వైద్య ఖర్చులు నిమిత్తం 10000 ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ సందర్భంగా వి.హెచ్. ఆర్ ఫౌండేషన్ రామగుండం నియోజకవర్గ నిర్వాహకులు మాట్లాడుతూ ఫౌండేషన్ రక్తదానం చేయడానికి ఎప్పుడు ముందుంటుందని, ప్రజలందరూ కూడా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు,అలాగే అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ మహిళలకు రక్తాన్ని అందించడంలో తమ వంతు సాయాన్ని అందించాలని,స్వచ్ఛందంగా ఇతరుల కోసం చేసే ఈ మంచి కార్యక్రమానికి అందరు సహకారం అందించాలని వారు కోరారు.వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ రామగుండం ఇన్చార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల ఫౌండేషన్ సభ్యులు గంజ శివ,రవీంద్ర చారి,బోడిగ శ్రీనివాస్ గౌడ్,అరుణ్,యం.డి అనాస్,బొల్లం మధు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణానికి ప్రజలకు పెను సవాల్ గా మారిన బూడిద వ్యర్థాలు



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) జులై 24/ భద్రాద్రి కొత్తగూడెం జిలా పాల్వంచ థర్మల్ విద్యుత్ ప్లాంట్ ప్లాంట్ కేంద్రాల్లో యాష్ ఫౌండ్ బూడిద వ్యర్థాలు రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతున్నాయి.విద్యుత్ కర్మాగారం నుంచి ప్రతిరోజు వెలువడే బూడిదతో చెరువులన్నీ బూడిద చెరువులుగా మారిపోతున్నాయి .బూడిద నిల్వలను తరలించడంలో అధికారులునిర్లక్ష్యంతో పర్యావరణానికి ప్రజలకు రక్షణ కరువైంది.పాల్వంచ ప్రజలు, స్థానికులు ఎన్నిసార్లు కేటీపీఎస్. యాజమాన్యానికి ఎన్నిసార్లు మొరపెట్టిన వారి నైజం లో మార్పు రాకపోవడంపై ప్రజలు విసుకు చెందుతున్నారు. బూడిద నిల్వలపై కేటీపీఎస్ యాజమాన్యం చేస్తున్న నిర్లక్ష్యంకళ్లెదుటే కనిపిస్తుంది. ప్రతిరోజు వేల టన్నుల్లో...పాల్వంచలోని కేటీపీఎస్ 5, 6, 7దశల కర్మాగారానికి నాలుగు బూడిద చెరువులు యాష్పాండ్లకు 1,146ఎకరాలు కేటాయింపులుజరిగాయి. కేటీపీఎస్ కర్మాగారాల్లో రోజుడి 25వేల మెట్రిక్ టన్నుల బొగ్గును మండిస్తారు. దీని ద్వారా సగటున 13వేల టన్నుల బూడిద విడుదల అవుతోందని తెలుస్తోంది.టన్నుకు రూ.305 వరకు డిమాండ్ ఉంది. ఆ బ్రిక్స్ కంపెనీలకు తరలిస్తే.. ఆదాయం రావడంతో పాటుబూడిద గుట్టల నిల్వలు సైతం తగ్గే అవకాశంఉన్నా.. అధికారులు నిర్లక్ష్యం విడవడం లేదనివిమర్శలు వస్తున్నాయి. నిబంధనలు పట్టని కేటీపీఎస్రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల బూడిదవ్యర్థాలు రోజురోజుకు పేరుకు పోతాయి. కిన్నెరసాని బ్యాంతో పాటు పరిసర ప్రాంతాల్లోప్రవహించే అన్ని వాగులు, చెరువుల్లో బూడిదవ్యర్థాలు కలవడంతో ప్రజలు అనారోగ్యాల బారినపడుతున్నారని, ప్రజలకు ప్రమాదం పొంచిఉందని పర్యావరణవేత్తలు వాపోతున్నారు.బూడిద కాలుష్యంతో పరిసర ప్రాంతాల్లోని నీరుగాలి కలుషితం కావడంతో అక్కడి ప్రజలకేకాకుండా జంతువులు, పక్షులకు ప్రాణాంతకంగామారింది. మూత్రపిండాల వ్యాధులు, తసేమియాతదితర వ్యాధులు వస్తున్నాయని స్థానిక ప్రజలుఅధికారులపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కరకవాగు, కిన్నెరసాని వాగుల్లో బూడిదవ్యర్థాలు కలుపుతున్నారని వాటితో ఊపిరితిత్తుల్లోకి నేరుగా దుమ్ము ధూళి చేరి అనారోగ్యబారిన పడుతున్నారని పర్యావరణ పరిరక్షణకాలుష్య మండలికి ఫిర్యాదు చేశారు. కేటీపీఎస్కర్మాగారానికి గతంలో 20 నోటీసులు ఇచ్చినానిర్లక్ష్యంగా వ్యవహరించడంలో అంతర్మంఏమినేది తెలియడం లేదు. ఇప్పటికైనా కేటీపీఎస్యాజమాన్యం స్పందించి, పర్యావరణానికి హానికలగకుండా బూడిద వ్యర్థాలను బయటకురాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# రావులపల్లి నాగభూషణం ఆశయం కోసం పనిచేద్దాం



## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: సిపిఐ పార్టీ బలోపేతం కోసం కామ్రేడ్ రావులపల్లి నాగభూషణం అనేక పోరాటాలు చేశారని ఆయన ఆశయం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం కామ్రేడ్ రావులపల్లి నాగభూషణం 9వ వర్ధంతి సందర్భంగా నరసాపురం గ్రామంలోని రావులపల్లి నాగభూషణం స్మారక స్థూపం వద్ద రావులపల్లి రవికుమార్ తో పాటుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంజా లక్ష్మయ్య, సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు ఎస్వీఎస్ నాయుడు, దుమ్మగూడెం సిపిఐ నాయకులు బొల్లోజు వేణు, తాటపూడి రమేష్, చంచలకృష్ణ, నరసింహారావు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకోజ్ సునీల్ కుమార్, రావులపల్లి పృథ్వి, రామకృష్ణ, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నామమాత్రపు పశు వైద్యా కేంద్రం...

## కాంపౌండర్ సేవలు అంతంత మాత్రమే...జాడ లేని పశు వైద్యాధికారి

ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి




భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామంలో దాదాపు 5 నుండి 6 సంవత్సరాల నుండి ప్రాథమిక పశు వైద్యశాలలో వైద్య అధికారి అందుబాటులో లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.. గతంలో ఇక్కడ పనిచేసిన పశు వైద్యాధికారి బదిలీపై వెళ్లగా, దాదాపు 5 నుండి 6 సంవత్సరాల నుండి పశువులకు వైద్యం చేయడానికి ప్రభుత్వ డాక్టర్ అందుబాటులో లేదు... కాంపౌండర్ నామమాత్రపు సేవలు అందిస్తున్న గ్రామస్తులకు వాటితో ఎలాంటి ఉపయోగం లేదు.. పశువులకు ఎలాంటి వ్యాధులు వచ్చిన గ్రామస్తులు గోపాల మిత్రులను సందర్శించడం తప్ప మరొక మార్గం లేదు... పశు వైద్యకేంద్రం అందుబాటులో ఉన్న దానివల్ల ఎలాంటి ఉపయోగం లేదని, ప్రభుత్వం దానిపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ పశు వైద్యాధికారిని కేటాయించాలని గ్రామస్తులు కోరారు..

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ఉపాధ్యక్షులు గా

# ఈపూరి శేఖర్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఈ పూరి శేఖర్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ నియమించడం జరిగినది. శేఖర్ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేసి చౌటుప్పల్ మండల ప్రాంతంలో అనేక ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుడు. శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని ఉద్యమకారులకు తప్పకుండా న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ఉపాధ్యక్షులు గా నన్ను నియమించిన ఫోరం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ కు రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కు అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ

## మిలిషియా డిప్యూటీ కమాండర్ అరెస్ట్

### ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీస్ వారు స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ సిబ్బంది తాలిపేరు లెఫ్ట్ కెనాల్ వద్ద సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో అనుమానాస్పదంగా తప్పించుకొని పారిపోతున్న నిషేదిత మావోయిస్ట్ పార్టీ కి కొరియరు గా పనిచేస్తున్న వ్యక్తి ని పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగినది.అరెస్టు కాబడిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్ వివరాలు కారం సమ్మయ్య తండ్రి.దారయ్య, వయస్సు.35 రాజిబెల్లి కాలనీ, కలివేరు గ్రామపంచాయతి,చర్ల మండలం.ఇతను గత 6 సం.ల నుండి నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి కొరియారు గా పనిచేస్తున్నాడు.తన స్వంత గ్రామం అయిన చినగేల్లురు,ఛత్తీస్ఘడ్ రాష్ట్రం యాపురం గ్రామానికి వెళ్ళి వస్తు ఉండేవారు.ఈ క్రమం లో ఉడత మల్ల గ్రామానికి చెందిన పోడియం తిరుపతి పరిచయం ఏర్పడి అతని ద్వారా నిషేదిత మావోయిస్ట్ పార్టీ కి పరిచయం అయిన తర్వాత కొరియారు గా పనిచేయడం ప్రారంబించారు.ఈ క్రమంలో యాంపురం గ్రామానికి వెళ్ళి నప్పుడు నిషేదిత మావోయిస్ట్ పార్టీ కి చెందిన బి. ఎన్.సప్తైటీం కమాండర్ కలిసి మావోయిస్ట్ పార్టీ వారోత్సవాలు ఉన్నందున కూబింగ్ వచ్చే పోలీస్ వారిని చంపాలనే ఉద్దేశం తో పేలుడు సామగ్రి ని తీసుకొని రమ్మనగా పేలుడు సామగ్రి ని తీసుకొని వస్తుండగా ఈ పోలీస్ వారు అరెస్ట్ చేశారు.జిల్లా పోలీసులు తలపెట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని స్వచ్ఛందంగా గా తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో గాని లేదా జిల్లా పోలీసు ఉన్నతాధికారులను గానీ సంప్రదించగలరని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నారు.




# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు.

బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు గుర్రంపోడు మండల కేంద్రము లో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు బుధవారం మండల కేంద్రము లో కేక్ కట్ చేసి పుట్టిన రోజు శభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేష్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సైదిరెడ్డి, జాల మల్లేష్ యాదవ్, నాగిరెడ్డి, శ్రీనివాస్ చారి, సిరాజ్, నాగార్జున చారి, సయ్యద్, అమీర్, రమేష్, భాస్కర్, నాగరాజు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# జే.ఎస్. ఆర్ పుట్టిన రోజు సందర్భంగా కొత్తకొండ లో ప్రత్యేక పూజలు





ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి

భీమదేవరపల్లి మండలం లోని కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో డోలు వాయిద్యాలతో స్వాగతం పలిసిన ఆలయ అర్చకులు బీజేపీ రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకు ముందు ఆలయ అర్చకులు డోలు సన్నాయి వాయిద్యాల తో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ పుట్టిన రోజున స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా వుందని,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న ప్రేమ ఆప్యాయత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వీరి వెంట బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి,వేలేరు మండల అధ్యక్షులు రాజు,మధుకర్,వినోద్,కవిత,విరన్న, రాజు బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# బిజేపి మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలుగా శామకుర చిత్రలేఖ మధు ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)





నియామకం పత్రం అందజేసిన బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్,మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర పాల్గొన్న అత్మకూరు మండల అధ్యక్షుడు గజరాజు కాశినాథ్,మండల నాయకులు

ఆత్మకూరు మండల పరిధిలో కోరటికల్ గ్రామానికి చెందిన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపా అధ్యక్షురాలు గా నియమకం అయ్యారు.ఈ మేరకు మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర (బుల్లెట్ మాధురి) నియామక పత్రాన్ని విడుదల చేశారు.మంగళవారం చౌటుప్పల్ లో జరిగిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని శామకూర చిత్రలేఖ మధు ముదిరాజు అందుకున్నారు.ఈ సందర్భంగా బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతు జిల్లాలో బిజేపి మహిళా మోర్చా బలోపితానికి కృషి చేయాలన్నారు.బిజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు గా ఎన్నికైన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజ్ మాట్లాడుతు రాష్టంలో మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో గత బిఆర్ఎస్,నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు.బిజెపి మహిళా మోర్చ ఆధ్వర్యంలో జిల్లాలో మహిళా సమస్యలపై,వారి ఆర్థిక రాజకీయ ప్రయోజనాలపై త్వరలో కార్యాచరణ చేపడుతామని అన్నారు.నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ కి,బిజేపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర కి,బిజేపి ఆత్మకూరు మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ కి,జిల్లా ,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.జిల్లాలో బిజేపి, మహిళ మోర్చ బలోపితానికి కృషి చేస్తానని అన్నారు.

## రోడ్డు వేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు విజ్ఞప్తి చేసిన ఎర్ర రాజిరెడ్డి

### ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)



ఆత్మకూరు మండల పరిధిలోని లింగారాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎర్ర రాజిరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాన వచ్చిందంటే చాలు రోడ్డు మొత్తం బురుదమయం అని నడుచుకుంటూ పోలేము బండిని కూడా నడుపలేము అని హైవే రోడ్డు ఎక్కాలంటే చాలా కష్టంగా ఉందని ఎన్ హెచ్ 930 రోడ్డు కి ఆరు పర్లాంగుల దూరం ఉంది అన్నారు . గత ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజల బాధలు అర్థం చేసుకొని వెంటనే రోడ్డు వేయించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి విజ్ఞప్తి చేశారు .

## కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



**బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేటీఆర్ గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆత్మకూరు మండల బి ఆర్ ఎస్ వి ఉపాధ్యక్షులు ఏ నూతల వంశీకృష్ణ**

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు మళ్ళీ నిరాశనే మిగిల్చిందని టీపీసీసీ సభ్యులు నాగా సీతా రాములు అన్నారు.

తెలంగాణపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం స్పష్టం చేసిందని, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. గతంలో ఉన్న 4 గురు ఎంపీలకు రెట్టింపు 8 మంది ఎంపీలు అయిప్పటికి రాష్ట్రానికి నిధులు లేకుండా అందరు కలిసి మోసం చేశారని,ఇది రాష్ట్రం పైన కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమన్నారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ నిరాశజనకం

### ఉపాధి కల్పన కోసం కొత్త పథకాలు లేవు

ఏ ఐ ఎస్ ఫ్ మండల కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్



ప్రజా గొంతుక / మర్రిగూడ: 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ సామాన్య ప్రజలకు నిరాశ కలిగించిందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్) మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్ అన్నారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మట్టి గూడ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్ మాట్లాడుతూ స్వదేశీ మరియు విదేశీ సంస్థల కోసం కార్పొరేట్ పన్నులు భారీగా తగ్గించబడ్డాయని అయితే వ్యవసాయ ఉత్పత్తులకు ఎం ఎస్ పి యొక్క చట్టపరమైన హామీ ఇప్పటికీ సుదూర కలగానే మిగిలందని వాపోయారు. రక్షణ రంగానికి 4,54,773 కోట్లు కేటాయించగా, వ్యవసాయం మరియు విద్యా రంగానికి వరుసగా 1,51,851 కోట్లు మరియు 1,25,638 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే కొత్త ఉపాధి నైపుణ్య పథకం గురించిన వాగ్దానాలు ఇప్పటికే ఉన్న 'స్కిల్ ఇండియా' విఫలమైనట్లు చూపుతున్నాయన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల సృష్టి మోదీ హామీ ఇప్పటికీ అబద్ధాల మాటలు జుమ్లాగానే మిగిలిపోయిందని వారు ఆరోపించారు. ప్రభుత్వ రంగాలు మరియు పబ్లిక్ సెక్టార్ లలో దాదాపు 30 లక్షల ఖాళీలను భర్తీ చేయడం గురించి ప్రస్తావించలేదన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. అదే విధంగా ఇటీవలి కాలంలో వరుస ప్రమాదాలు జరిగినా బడ్జెట్లో రైల్వే భద్రత గురించి ప్రస్తావించలేదన్నారు. మొత్తానికి ఈ బడ్జెట్ యువత, విద్యార్థి వ్యతిరేకం, ప్రజావ్యతిరేకమైనది మరియు కేవలం భాజపా కార్పొరేట్ మాస్టర్లకు మాత్రమే ఉపయోగపడుతున్నారు

## విద్యార్థులు పట్టుదలతో విద్యను అబ్యాశించాలి



ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

అఖిల భారత బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రాహుల్ నాయక్

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామ పరిధిలోని హన్య నాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు,నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిల్, కలర్ పెన్,కిట్టును తన వంతు ఆర్థిక సహాయంగా అఖిల భారత బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రాహుల్ నాయక్,ప్రధానోపాధ్యాయులు దేవుల చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని ఆశీర్వదించారు.పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్య బోధన నిర్వహించడం జరుగుతుంది కాబట్టి విద్యార్థులు కష్టపడి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని అన్నారు.మీ తల్లిదండ్రులు పడిన కష్టాలను గుర్తుచేసుకొని అ బాధలు మీరు పడకుండా క్రమశిక్షణతో మెలగి, పట్టుదలతో అనుకున్న గమ్యాలను సాధించాలని పేర్కొన్నారు.అదేవిధంగా ఈ వర్షాకాలంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండి సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నర్సింలు,ఉప సర్పంచ్ రామ్ చందర్,అంగన్వాడీ టీచర్ అనురాధ,నర్సింగ్ నాయక్, రవి,రామ్,రమేష్,శంకర్,పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు,గ్రామస్తులు ఉన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి




కొటక్ మహేంద్ర నూతన బ్యాంకును ప్రారంభించిన

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బ్యాంకు ఖాతా దారులకు మెరుగైన సేవలు అందించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన కొటక్ మహేంద్రా బ్యాంకు ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధునాతన నూతన సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి ఖాతాదారుల నుంచి సమస్యలు రాకుండా కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా చిరు వ్యాపారులకు రుణాలు అందజేసి ఆర్థికంగా బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 120వ బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట బ్రాంచ్ కోటక్ మహేంద్ర బ్యాంక్ మేనేజర్లు రఘు ప్రసాద్, మన్నెం గోపిక, ఏరియా మేనేజర్ ప్రవీణ్ కుమార్, రీజినల్ మేనేజర్ నటరాజ్ బొకే, సుధా బ్యాంకు ఛైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు బోనాల రవీందర్, నరేంద్రుని శ్రీధర్, నరేంద్రుని విద్యాసాగర్, బ్యాంకు సిబ్బంది తదితరులు ఉన్నారు

## ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మనోహర్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

దేవలమ్మనాగవరం గ్రామం లొ కలెక్టర్ ఆదేశానుసారంగా ప్రతి రోజు విష జ్వరాలు ప్రాబల కుండా ఉండటానికి ప్రజలను అప్రమత్తం మరియు ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలను పరిశీలించి 24 ప్రదేశాలలో దోమల లార్వాలు గుర్తించాము ఇట్టి లార్వాలు కుండలాల్లో, మట్టి గోలాల లో టైర్లలలో, గుర్తించబడ్డాయి.అట్టి లార్వాల తో మలేరియా, డెంగు, చికెన్ గున్య మొదలగు వ్యాదులు రావటానికి ఆస్కారం ఉన్నది.అట్టి మట్టి కుండల లో, గోలాల్లో ఉన్న నీటిని ఆరోగ్య సిబ్బంది అట్టి నీటిని పారపోయడం జరిగింది. అలాగే కొత్తగా గర్భిణీ స్త్రీ కోసం సర్వే చేయడం జరిగింది. గ్రామ ప్రజలకు హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వటం జరిగింది. పైన తెలిపిన విషయం గ్రామ పుంచాయతీ సెక్రెటరీ రిజిస్టర్లో నమోదు ప్రక్రియ కూడా చేస్తున్నాము ఇట్టి సర్వే ఎఎన్ఎం సెంటర్ దేవలమ్మ నాగవరం పి ఎచ్ సి తంగడి పల్లి చౌటుప్పల్ మండల్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ వి మనోహర్ ఆధ్వర్యలో ఎం ఎల్ ఎచ్ పి అన్నపూర్ణ, హెల్త్ అసిస్టెంట్ గోపినాథ్,ఎం పి ఎచ్ ఎ (ఫిమేల్) శైలజ, ఆశాలు పద్మ, ఉమా, శోభ ఎశోద, రాణి, దివ్య, లక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా

### తెలంగాణా పై కేంద్రం వివక్ష ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

### ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్టానికి నిధులు తేలేకపోయారు

### తెలంగాణా కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయి చూపారని రాష్ట్రానికి పెద్దగా నిధులు కేటాయించపోవడం పై ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఢిల్లీ వెళ్లి మోదీ ని నిధులు కేటాయించలని అడిగినా మోడీ సర్కారు తెలంగాణా పై దయ చూపలేదన్నారు.. తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్ లో రాష్ట్ర ప్రాజెక్ట్ లకు మొండి చేయి చూపిందని కేంద్రం తెలంగాణా పై వివక్ష చూపుతుందని రాష్ట్రం లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీ లు ఉన్నా తెలంగాణాకు బడ్జెట్ కేటాయించకపోవడం పై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. తెలంగాణా పై బీజేపీ ఎంపీలకు ప్రేమ ఉంటే కేంద్రం తో కొట్లాడి తెలంగాణా కు నిధులు తేవాలని కోరారు లేకపోతే రాజీనామా చేయాలన్నారు, మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్ లో నిధులు మల్లింపుకుంటుంటే మన రాష్ట్ర బీజేపీ ఎంపీ లు అసలు ఏమి పట్టించుకుంటున్నారు

తెలంగాణ కు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు



## ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర.ప్రతినిధి పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఐటి రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకొని తెలంగాణరాష్ట్రంలో ఐటీ రంగాల్లో ఎన్నో విప్లవతమైన మార్పులు చేసిన ఘనుడు ఆయనకి ఎవరు సాటి రారు నిరంతరం ప్రజల కోసం శ్రమించే గొప్ప మనసున్న నాయకుడు మన ప్రియతమ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన మన కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఈ రాష్ట్ర ప్రజలకి మీరు ఇంకా సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు కేటీఆర్ కి తెలియజేస్తూ నియోజకవర్గ కేంద్రం మధిర పార్టీ ఆఫీసులో పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు మరియు మండల పార్టీ టౌన్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరావు మధిర సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్ మధిర మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు మధిర టౌన్ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వర్ రావు మధిర మండల పార్టీ సెక్రటరీ బొగ్గుల భాస్కర్ రెడ్డి టౌన్ పార్టీ కార్యదర్శి అరిగ శ్రీనివాసరావు కౌన్సిలర్స్ యాన్నంశెట్టి అప్పారావు సయ్యద్ ఇక్బాల్ మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చావా వేణు మాజీ శివాలయ కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు ముఖ్య నాయకులు బోయపాటి వెంకటేశ్వరరావు జేవీ రెడ్డి నారాయణ జగన్మోహన్ రావు భోగ్యం ఇందిరా గారు యువజన పార్టీ అధ్యక్షులు ముత్తవర ప్యారి అబ్బూరి రామన్ ఉమామహేశ్వర్ రెడ్డి ఆళ్ల నాగబాబు నాగలవంచ రామారావు ఖురేషి శివ పుచ్చకాయల వెంకటనారాయణ సైదా చీదిరాల రాంబాబు పరిసా శీను మదర్సా తదితరు నాయకులు కార్యకర్తలు మొదలగువారు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

## మహా సిమెంట్ సహకారంతో



శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యపేట: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న మిర్చీ యార్డ్ లో మహా సిమెంట్ వారి సహకారంతో శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ విజయనగరం వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లాలోని 400మంది దివ్యంగుల నుంచి దరఖాస్తులు వచ్చాయని టిఆర్ వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, 2016 చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు నిర్వాహకులు డా, షేక్ నయీమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ట్రస్ట్ వారు లంకదాసరి శ్రీనివాస్,ఎండీ, అజ్గర్, దివ్యంగ నాయకులు కె. జయకృష్ణ, డి, జనయ్య, విరమాల్ల యాదగిరి,ప్రభుకుమార్, రవి,సైదులు, తదితరులు పాల్గొన్నారు

## చర్ల మండలం లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 48వ జన్మదిన వేడుకలను చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు చింతా నాగబాబు అధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము,సీనియర్ నాయకులు అజీజ్,కోరం నాగేంద్ర. పోడియం మురళి. గోసుల మురళి. కాకి అనిల్. నేర్రబోయిన చంద్రశేఖర్. తోటమల్ల రవి. కోంభతిని రాము. మేడబతిని గోవర్ధన్. కుప్పల నిరంజన్. తడికల చంద్రశేఖర్. మైపావెంకటేశ్వర్లు. తోటమల్ల సందిప్. బ్రహ్మనాయుడు. కుక్కడపు సాయి. సృజన్. గణేష్. పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు తదితరులు పాల్గొన్నారు.



## తండాలు గ్రామపంచాయితీలుగా ఉన్నతికరణ చేయాలి-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

బుధవారం రోజు అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని కోరారు.

గత ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్రం లో 5848 తండాలలో సుమారు 1271 తండాలను మాత్రమే గ్రామపంచాయతీలుగా చేసారని కానీ అభివృద్ధి చేయలేదన్నారు.

గతంలో ఏర్పాటు చేసిన తండా గ్రామపంచాయతీలకు పక్క భవనం నిర్మించకపోవడం వల్ల చెట్ల కింద పరిపాలన చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. గత ప్రభుత్వం లో సర్పంచులకు నిధులు ఇవ్వకపోవడం తో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో మిగిలిన తండాలను గ్రామపంచాయతీలుగా చేసి తండాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.

## విజయవంతమైన ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



చింతకాని మండలం చింతకాని హైస్కూల్ నందు ప్రతి బుధవారం నిర్వహించే ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి మండల విద్యాశాఖ అధికారి మోదుగు సామ్సన్-ప్రతి బుధవారం చింతకాని మండల విద్యాశాఖ అధికారి గౌరవ మోదుగు శాంసన్ పర్యవేక్షణలో ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరుగుతోంది దాన్లో భాగంగా ఉదయం చింతకాని మండల పరిధిలోని హై స్కూల్ ఆవరణలో గల లచ్చగూడెం భవిత కేంద్రం లో నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపుకు శారీరక మరియు పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి వైకల్యాలతో బాధపడుతున్న 19 సంవత్సరాలలోపు చిన్నారులు వారి తల్లిదండ్రులతో హాజరై ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు ఈ కార్యక్రమంలో లచ్చగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కోటి కన్యాదానం శశి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు శారీర క వై కల్యం గల చిన్నారులకు నిర్వహిస్తున్న ఈ ఉచిత ఫిజియోథెరపీ క్యాంపుకు ప్రతి బుధవారం తమ పిల్లలను తీసుకుని వచ్చి దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో శారీరక వైకల్యం బాధపడుతున్న బాలబాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు మరియుఫిజియోథెరపీ వైద్యురాలు శ్రీమతి వి. వసంత, లచ్చగూడెం అంగన్వాడి పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి గూని రమాదేవి,మరియు దివ్యాంగ బాలబాలికల మండల ఉపాధ్యాయుడు, కవి కొండల శ్రీనివాస కృష్ణారావు ఐ ఈ ఆర్ పి భూక్యా దస్లి కేర్ గివింగ్ వాలంటీర్ లలిత కుమారి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో రాష్ట్రానికి నిరాశే మిగిల్చింది

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 24/07



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని నిరాశ మిగిల్చిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు. శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బుచ్చిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రస్తావన లేకపోవడం విభజన హామీలకు నిధులు కేటాయించకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు దేశంలోని అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం కేవలం ఎన్డీయే కూటమి పార్టీల ప్రభుత్వాలను సంతృప్తి పరిచే విధంగా బడ్జెట్ ప్రవేశ పెట్టారని విమర్శించారు గత బడ్జెట్ తో పోలిస్తే విద్యారంగం కు తక్కువ నిధులు కేటాయించడం సరికాదని అన్నారు సమస్యలతో సతమతమవుతూ కేంద్ర బడ్జెట్ కోసం ఆశగా ఎదురుచూస్తున్న రాష్ట్రాలకు మొండి చేయి చూపి నిరాశ మిగిల్చిందని విమర్శించారు కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించక పోవడాన్ని పార్టీలకతీతంగా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు చల్లా చక్రపాణి కాంగ్రెస్ మండల నాయకులు వైనాల కుమారస్వామి, చిందం రవి ,రఘుపతి రెడ్డి ,ఎండి హైదర్, దుబాసి కృష్ణమూర్తి, ప్రపంచ రెడ్డి ,కొమ్ముల భాస్కర్, మామిడిపల్లి సాంబయ్య సతీష్ మారపల్లి కట్టయ్య ,చిరంజీవి, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఅర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్లో బిఅర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదిన వేడుకలు బిఅర్ఎస్ పార్టీ మున్సిపల్ నాయకులు, ఎ పి ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మున్సిపల్ నాయకులు,ఎ పి ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి ప్రకృతి పరిరక్షణ సంకల్పంతో మొక్కలునాటారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటి తెలంగాణ భవిష్యత్తు కేటిఆర్ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ ఈ సేవ కార్యక్రమాలు నిర్వహించామని ఈ సందర్భంగా ఆకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ గంజి విజయ్ కుమార్, యూత్ నాయకులు ,రాజు,ఈశ్వర్, వినోద్, నరేష్,సాయి కృష్ణ శివ,మధు,రాజేష్,సాయి,ఎస్ కే అత్తూ,విష్ణు , యువజన నాయకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ బర్త్ డే వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్// భీమాదేవరపల్లి

భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారి బర్త్ డే సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ గారు ముల్కనూర్ టౌన్ ప్రెసిడెంట్ శనిగరపు సదానందం మాడిశెట్టి కుమారస్వామి రాగం రమేష్ సల్ఫల తిరుపతి మాడుగుల అశోక్ నూటంకి రాజయ్య గద్ద కుమారస్వామి రచ్చ సంపత్ గురు సమ్మన్న గుడి కందుల రాజు కొత్తగట్టు రజినీకాంత్ జక్కుల రాజు గద్వాల పవన్ శ్రీనాథ్ మౌలానా సూర రవీందర్ అదిలాపురం మొగిలి గోలి రవి సుభాష్ ధర్మ తేజ మొదలగు వారు పాల్గొన్నారు



## పోడు భూముల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి..



ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడారు. ఆదివాసీ గిరిజనులు పోడు భూముల సమస్యల పై ప్రస్తావిస్తూ గళమెత్తాడు. పోడు భూముల సమస్య గత ప్రభుత్వం తీర్చగా కేవలం ఓటు బ్యాంకు గాని ఆదివాసీ గిరిజనులను వాడుకుందని, మన ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పోడు భూముల సమస్యల పై పరిష్కారం చూపాలని సభాముఖంగా ముఖ్యమంత్రిని కోరారు. అలాగే అచ్చంపేట నియోజకవర్గం నల్లమలలో తండాలను అశాస్త్రీయంగా గ్రామ పంచాయతీలుగా చేయడానికి అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ఇప్పటికి కూడా తండాలు, గూడాలలో గిరిజన ఆదివాసి ప్రాంతాల్లో మౌలిక వసతులు లేవని, రోడ్లు, త్రాగునీరు, విద్య, వైద్య సౌకర్యాలు గత ప్రభుత్వం విస్మరించింది కాబట్టి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జీపీ ప్రాంతాలకు మౌలిక వస్తువులు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా విడదీసి తమ ఓటు బ్యాంకు లబ్ధి పొందడానికి మాత్రమే చేశాయని అసెంబ్లీలో ఎండగట్టాడు. నల్లమలలో గిరిజనులు ఆదివాసులు సాగు చేసుకుంటున్నటువంటి పోడు భూముల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చినటువంటి పట్టాలలో ఎవ్వరు కూడా వ్యవసాయం చేసుకోవడానికి నోచుకోవడం లేదని సభా దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్పందించి వెంటనే తండాలు, గిరిజన ప్రాంతాలు పోడు భూముల విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం, మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు - డాక్టర్ రాజా రమేష్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రివర్యులు, కేటీఆర్ జన్మదిన వేడుకలు. ఘనంగా నిర్వహించినారు, మంచిర్యాలలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు రామకృష్ణాపూర్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ రాజా రమేష్, కంబగొని సుదర్శన్ గౌడ్, జాడీ శ్రీనివాస్ ఆధ్వర్యంలోపలు సేవా కార్యక్రమాలు..పేద విద్యార్థులకు నోట్ బుక్స్ బట్టలు పంపిణీ అలాగే రక్తదాన శిబిరం లో పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ ను సన్మానించిన నూకల బాల్రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లా, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన నల్లనాగుల శ్వేత వెంకట చారి దంపతులను బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా జంగిటి విద్యనాథ్, మాసాపేట రవీందర్ రెడ్డి ,జిల్లా సందీప్, వేముల వెంకట్ గౌడ్, ఎద్దు హరీష్ ,పిన్నింటి బాపురెడ్డి, శ్రీనివాస్, జంగిటి సిద్ధులు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ దే..

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ సాధనకు కృషి చేసిన వ్యక్తి కేటీఆర్ అని, తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వంలో ఐటీ శాఖ మంత్రిగా పనిచేస్తూ తెలంగాణలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందని దుమ్ముగూడెం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం కేటీఆర్ జన్మదిన సందర్భంగా లక్ష్మీ నగరంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అన్నె సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ములకపాడు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, సోషల్ మీడియా అద్యక్షులు దామెర్ల శ్రీనివాస్, యూత్ అద్యక్షులు అల్లాడి వెంకట్, ఎస్సీ సెల్ అద్యక్షులు మోతుకూరి శ్రీకాంత్,నాయకులు నోముల రామీ రెడ్డి, కొండపల్లి నరేంద్ర, ఖాదర్, ఆకులఅనిల్, పిసోడివెంకటేష్, అల్లాడి వినయ్, మండకంభూపతి, సోయంకృష్ణబాబు, జయసింహ, రాంబాబు, పి. శ్రీను, రాము, కొండా, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# బచ్చన్నపేట లో కేటీఆర్ జన్మదిన వేడుకలు.



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి , బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, టౌన్ అధ్యక్షులు గంధ మల్ల నరేందర్,మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి,ఆధ్వర్యంలో కేక్ కట్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్లా పూర్ణచందర్ , మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ షబ్బీర్ , మాజీ ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్ , నాయకులు పందిపల్లి సిద్దిరాంరెడ్డి , ఈదులకంటి ప్రతాపరెడ్డి , బచ్చన్నపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ పడిగల కరుణాకర్ రెడ్డి , బొమ్మెన సందీప్ గౌడ్ , ఎండి జావిద్ , బోడిగం గోవర్ధన్ రెడ్డి ,కవ్వం కర్ణకర్ రెడ్డి , ఎండి కైసర్ , వడ్డేపల్లి యకం రెడ్డి , మార్క బిక్షపతి , ఎండి మున్నాభాయ్ , నరసింహ చారి , గుర్రాల అనిల్ రెడ్డి , బొడిగం శ్రీపాల్ రెడ్డి , కక్కర్ల విజయ్, కవ్వం దిలీప్ రెడ్డి , జిల్లెల్ల కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం జోనల్ అధికారిగా హెచ్. అరుణ కుమారి



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బుధవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ - పరిపాలన పరమైన నిర్ణయాలలో భాగంగా, ఇంతవరకు కొనసాగిన రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయాల స్థానంలో జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేశారు.ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా, ఇప్పటివరకు ఆదిలాబాద్ రీజియన్ - రీజినల్ కోఆర్డినేటర్ గా కొనసాగిన కొప్పుల స్వరూపారాణి స్థానంలో, కాళేశ్వరం జోన్ - 1 జోనల్ అధికారిగా హెచ్. అరుణకుమారి నియమితులయ్యారు. ఇంతవరకు రీజనల్ కోఆర్డినేటర్ గా పనిచేసిన కొప్పుల స్వరూపారాణి జోనల్ ఆఫీసర్ గా ఖమ్మం - భద్రాద్రి జోన్ కు బదిలీ అయినారు. కాళేశ్వరం జోన్ - 1 పరిధిలో ఉన్న కొమరం భీం - ఆసిఫాబాద్ జిల్లా, మంచిర్యాల జిల్లా, పెద్దపల్లి జిల్లా, భూపాలపల్లి జిల్లా మరియు ములుగు జిల్లాలలోని గురుకుల పాఠశాలలపై పర్యవేక్షణాధికారిగా కొత్త జోనల్ అధికారి హెచ్ అరుణ కుమారి కొనసాగనున్నారు.

## ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 13వ వర్ధంతి

తాత ఆశయాలను కొనసాగిస్తా.
వర్ధంతి సందర్భంగా మహిళా ప్రభుత్వ పాఠశాలకు వాటర్ పూరిఫయిర్ అందజేత.
నిరుపేద కుటుంబానికి చెందిన పేద విద్యార్థినిని ఎంబిబిఎస్ చదివిస్తున్న ప్రణవ్.



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

రాజకీయ దురంధరుడు,స్నేహశీలి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు ఆశలను కొనసాగించడమే తన లక్ష్యమని,వారసత్వంగా వచ్చిన ప్రజల ప్రేమాభిమానలు పొంది వారికి సేవ చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు,మానకొండూర్ మాజీ శాసన సభ్యుడు ఆరపల్లి మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వారికి లేదనకుండా సహాయం చేయడమే కాకుండా,పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ.నరసింహరావు కు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేశారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు.తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు.వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ మహిళా పాఠశాలకు ఉచితంగా వాటర్ ప్యూరిఫైర్ అందించారు.తన స్వగ్రామమైన సింగపూర్ కు చెందిన నిరుపేద అమ్మాయి వేల్పుకొండ సంజీవని గత సంవత్సరం ఎంబిబిఎస్ లో మంచి ఉత్తీర్ణత సాధించగా సిద్ధిపేట గవర్నమెంట్ కాలేజీలో సీటు వచ్చింది.తాత పేరు మీద విద్యకు అవసరం అయ్యే అన్ని ఖర్చులను ప్రణవ్ భరిస్తున్నారు.అంతేకాకుండా ప్రభుత్వ దవాఖానలోనీ రోగులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు.విద్య,వైద్యం,పేదలకు సేవ చేయడంలో మరింత ముందు ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలించిన హృదయం, ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన నిరుపేద, తంగళ్ళపల్లి స్వర్ణలత అనారోగ్యంతో బాధపడుతూ బుదవారం ఉదయం మరణించగా ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పడమటి కేశ్వాపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్,కు ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే స్పందించిన ఆయన మృతురాలి కుటుంబాన్ని పరమర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, అనంతరం ఆ నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మా చారి, ప్రధాకార్యదర్శి కర్రే నరేష్,పంబాల రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలన్నపల్లి అంజయ్య, కంటెమ్ కరుణాకర్,అఖిల్ మాల,అభి వర్మ, నర్సింగ శివ కుమార్,గణేష్,వివేచన్,సన్నీ,రవి ప్రసాద్, విశ్వ భ్రమ్మన్న సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ ను సన్మానించిన మాజీ మార్కెట్ చైర్మన్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లా చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన నల్ల నాగుల శ్వేత వెంకట చారి దంపతులను మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి పుష్పగుచ్చం అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత రాజకీయాల్లో రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి బచ్చన్నపేట మండల నికి చెందిన నల్ల నాగుల శ్వేత వెంకట చారి కి మార్కెట్ చైర్మన్ ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయమని వారికి సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అల్వాల ఎల్లయ్య ,ఆరేళ్ల భాస్కర్, దాసరి శ్రీనివాస్ రెడ్డి చిలుక ప్రవీణ్ పాల్గొన్నారు.

## బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా



కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా తెలంగాణకు కెసిఆరే శ్రీరామరక్ష అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్, బిజెపి లను నిలదీస్తాం
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ లో ఆయన బడ్జెట్ ని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఢిల్లీలో తిరుగుతూ సోషల్ మీడియాలో హెక్టిక్ డే అని పెట్టారని, హెక్టిక్ డే అని తిరుగుతూ కనీసం సెప్టిక్ ట్యాంక్ కట్టే పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ 15 వేల కోట్లు బడ్జెట్లో తీసుకువెళ్లారని, కనీసం తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తేకపోవడం సిగ్గుచేటని, తెలంగాణ ప్రజలు బిజెపికి ఎనిమిది పార్లమెంట్ సీట్లు ఇచ్చినప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా గుండు సున్నా చూపించారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు పార్లమెంటు ఎన్నికల్లో చరో 8 గెలుచుకున్నప్పటికీ బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణపై వివక్ష చూపిస్తే కనీసం ఖండించకుండా ఏమి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్ కు బడ్జెట్లో అన్యాయం జరిగిందని వారి ఎంపీలు అక్కడే నిరసన తెలిపారని, తెలంగాణ ఎంపీలు మౌనం ఎందుకు పాటించారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాలని తెలంగాణకు కెసిఆరే శ్రీరామరక్ష అని అన్నారు. బడ్జెట్ విషయంలో అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కచ్చితంగా కాంగ్రెస్ బిజెపి లను నిలదీస్తామని అన్నారు. ఇప్పటికైనా రెండు పార్టీల ఎంపీలు డ్రామాలు ఆపి తెలంగాణ హక్కుల కోసం కొట్లాడాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ను ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు రుణమాఫీ రెండు లక్షలు ఏకకాలంలో చేశామని పేపర్ యాడ్స్ ఇచ్చుకుంటున్న కాంగ్రెస్ను నిలదీస్తామని అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఎవరికి ఇచ్చారో చూపించాలని, లక్ష రూపాయల రుణమాఫీ లోనే చాలా మందికి రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఆర్ టి బిర్యానీ పాయింట్ లో ఫుడ్ ఇన్ స్పెక్టర్ తనిఖీ

# శాంపిల్స్ సేకరణ

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:






కరీంనగర్ జిల్లా ఫుడ్ ఇన్ స్పెక్టర్ సునీత బుధవారం జమ్మికుంట పట్టణంలోనీ ఆర్ టి బిర్యానీ పాయింట్ లో తనిఖీలు చేశారు. సదరు హోటల్ లో బిర్యాని పై పై ఫిర్యాదు రాగా, జమ్మికుంటకు వచ్చి శాంపిల్స్ ను సేకరించినట్లు ఫుడ్ ఇన్ స్పెక్టర్ వెల్లడించారు. ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు శాంపిల్స్ ను టెస్టింగ్ కోసం హైదరాబాద్ కు ల్యాబ్ కు పంపించినట్లు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ఫలితాలు 25 రోజుల్లో వస్తాయని పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణంలోకి ఫుడ్ ఇన్ స్పెక్టర్ వచ్చిన విషయం తెలుసుకొని పట్టణంలోని పలు హోటళ్లను నిర్వాహకులు మూసివేశారు. మున్సిపల్ శాఖతో సమన్వయం చేసుకొని.. మరోసారి హోటళ్లను విస్తృతంగా తనిఖీ చేయనున్నట్టు ఫుడ్ ఇన్ స్పెక్టర్ సునీత స్పష్టం చేశారు. స్థానికంగా హోటల్ నిర్వాహకులకు సమాచారమిచ్చి.. మున్సిపల్ విభాగ సమన్వయంతో మరోసారి తనిఖీలు నిర్వహిస్తామని ఫుడ్ ఇన్ స్పెక్టర్ సునీత వెల్లడించారు. మున్సిపల్ శాఖ సమన్వయంతో తనిఖీలు నిర్వహిస్తే.. ఒకే సమయంలో శాంపిల్స్ సేకరణతో పాటు అపరిశుభ్రతపై మునిసిపల్ శాఖ వారు జరిమానా విధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల రాజేశ్వర్ రావు వర్ధంతి సందర్భంగా ఆహార పొట్లాల పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

దివంగత మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వొడితల రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి హుజురాబాద్ పట్టణంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు తదనంతరం నిరాశ్రయులకు మరియు వృద్ధులకు ఆహార పొట్లాల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన దివంగత నేత ప్రియతమ నాయకులు హుజురాబాద్ ప్రాంత ముద్దుబిడ్డ వొడితల రాజేశ్వరరావు సేవలు చిరస్మరణీయం హుజురాబాద్ ప్రాంతానికి ఎనలేని సేవలు చేసి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడి వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో వీధి వీధి తిరుగుతూ సుమారు వంద మందికి ఆహార పొట్లాలు నీళ్లు అందించారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్ ,టేకుల శ్రావణ్, జంగ అనిల్ కుమార్ ,బండ నవీన్ లంక దాసరి గంగరాజు, ముక్క రమేష్ ,ఎర్ర అనిల్ ,చల్లూరి విష్ణువర్ధన్ ,జన్ను ప్రసాద్ రాసపల్లి శ్రీనివాస్, ముక్క రవితేజ ,బీట్ల సాయి తేజ ,కొంద్ర నాగరాజ్, అంతడుపుల అజయ్, రాజేష్ ,కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ,బీహార్‌లకు మేలు చేసేందుకే కేంద్ర బడ్జెట్

కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత అంతటి మల్లేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కేంద్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేసిందని, ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలుగా ఉన్న తెలుగుదేశం, జేడీయూలను సంతృప్తి పర్చేందుకు, కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం మనుగడలో ఉండేందుకు ఆంధ్రప్రదేశ్,బీహార్ రాష్ట్రాలకు భారీగా నిధులను కేటాయించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత అంతటి మల్లేష్ ఆరోపించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని మీడియాతో పంచుకున్నారు. ఆ రెండు రాష్ట్రాల కోసమే బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుందని వ్యాఖ్యానించారు. విభజన చట్టం నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో పలుచోట్ల ప్రస్తావించినా, తెలంగాణను విస్మరించి ఆంధ్రప్రదేశ్ జపం చేశారని ఆరోపించారు. గంటన్నరకు పైగా సాగిన ఆమె ప్రసంగంలో ఒక్కచోట కూడా తెలంగాణ పదమే పలకలేదన్నారు. విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లోని వెనకబడిన జిల్లాలకు కేంద్రం ఆర్థికంగా సాయం అందించాల్సి ఉన్నప్పటికీ తెలంగాణలోని తొమ్మిది జిల్లాలను పక్కన పెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలకే సాయం చేస్తామని ప్రకటించి కేంద్ర ప్రభుత్వం తన వివక్షను ప్రదర్శించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత అంతటి మల్లేష్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం నిధులు కేటాయించడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ తెలంగాణకు కూడా అదే తరహాలో కేటాయింపులు చేయాలనే స్పృహ లేకపోవడం బాధాకరమన్నారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చి తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును మాత్రం మర్చిపోయిందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సాగునీటిపారుదల మంత్రి ఢిల్లీ వచ్చి ప్రధానిని, జలశక్తి మంత్రిని కలిసి విన్నవించినా బడ్జెట్‌లో దాని ఊసే లేకపోవడం రాష్ట్రం పట్ల కేంద్రానికి ఉన్న కక్షను ప్రదర్శించినట్లయిందన్నారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారని, ఇద్దరికి కేంద్ర మంత్రిపదవులు దక్కాయని, అయినా తెలంగాణకు దక్కింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీలు ఏం సమాధానం చెబుతారంటూ నిలదీశారు. తెలంగాణ హక్కుల సాధనకు పార్టీలకు అతీతంగా ఎంపీలంతా కలిసికట్టుగా పోరాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ సహా ఎంఐఎం ఎంపీలను కలుపుకుని ఉమ్మడి పొరాటాలపై చర్చిస్తామన్నారు.

## డైరీ కి వచ్చి వీక్షించండి తప్పులుంటే శిక్షించండి

నిరాధారణ ఆరోపణలు చేయకండి..

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



హుజురాబాద్ లోని పరకాల క్రాస్ రోడ్ లో గల నాగార్జున డైరీ పై కొంతమంది కావాలని కక్ష సాధింపు చర్యల్లో భాగంగా నిందలు వేస్తున్నారని ఎవరైనా సరే డైరీకి వచ్చి పాల ఉత్పత్తులను పరీక్షించి తప్పులుంటే శిక్షించాలంటూ నాగార్జున డైరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్ అన్నారు. బుధవారం హుజరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ొ% నాగార్జున డైరీ ఏర్పాటు చేసి మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు ఎంతోమంది యువకులతో పాటు దళితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకున్నారని,తమ ప్రజలకు అందించే పాలను ప్రతినెల శాంపిల్స్ ల్యాబ్ కు పంపించి వారి ఆదేశాల ప్రకారమే స్వచ్ఛమైన పాలన అందిస్తున్నామన్నారు. ప్రజలకు అందించే పాల ఉత్పత్తుల్లో ఎక్కడ రాజీ పడలేదని అన్నారు. తమ డైరీలో పనిచేసే వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్తున్నామని,తమకు పాలు పోసి రైతు కుటుంబంలో ఆడకూతురు వివాహం జరిగితే వారికి 5000 రూపాయల ఆర్థిక సాయం, పాడి పశువు మరణిస్తే 40 వేల రూపాయలు, వాళ్ళ అమ్మకపుదారులు మరణిస్తే లక్ష రూపాయల ఆర్థిక సాయం తోపాటు డైరీలో పనిచేసే ఉద్యోగులకు పిఎఫ్, ఎస్ఐ ఎల్ఐసి లాంటి సదుపాయాలు కూడా కల్పిస్తున్నామన్నారు. గతంలో తిప్పారపు సంపత్ ప్రజా ఆరోగ్య సమితి పేరిట పలు అంశాలతో కూడిన లెటర్ ప్యాడ్ ను అందించి 10 రోజుల్లో సమాధానం ఇవ్వాలని లేని పక్షంలో డైరీ మూసివేయాలని హెచ్చరించారని అన్నారు. అప్పుడు తాను స్వచ్ఛంద సంస్థ నడుపుతున్నానని దాని ఖర్చుల నిమిత్తం రెండు లక్షల ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారని అన్నారు. దానిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే అతన్ని పై కేసు నమోదు చేసి జైల్లో వేశారని అదే కక్ష సాధింపులో భాగంగా తమ డైరీ పై ఇలాంటి తప్పుడు ప్రచారాలతో పాటు నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.నాగార్జున డైరీ తో సుమారు రెండు లక్షల మంది పాలను తాగుతున్నారని అలాంటి పాలపై తాము పూర్తి జాగ్రత్తతో పనిచేస్తామన్నారు. ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని అన్నారు. పాల నాణ్యతను తెలుసుకోవడానికి ఎప్పటికప్పుడు కొత్త మిషన్లను ఏర్పాటు చేస్తూ ప్రజలకు స్వచ్ఛమైన పాలను అందిస్తున్నామని అన్నారు. నాగార్జున డైరీ పాలపై ఎవరికైనా అపోహలు ఉంటే తమను ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని పూర్తి వివరాలు వారికి ఇస్తామని,అవసరమైతే ప్లాంట్ లో పాల తయారీని చూపిస్తామని అన్నారు. ఇప్పటికే డైరీ పై ఆరోపణలు చేసిన వారిపై సీపీకి ఫిర్యాదు చేశామని అన్నారు.నాగార్జున డైరీ ప్రజల ఆదరణతోటే ఇంత గొప్పగా ఎదిగిందని రాబోయే రోజుల్లో మరింత ఆదరణ చూపిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాగార్జున డైరీ సిబ్బంది రజనీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, సంతోష్, శివకుమార్, బిక్షపతి, తిరుపతి, రాహుల్, రాజేశ్వరరావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు పిచ్చమ్మ కుటుంబానికి ఆర్థిక చేయూత



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల నరసింహ,రాములు,లక్ష్మణ్,స్వామి గార్ల తల్లి పిచ్చమ్మ గారు నిన్న సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతురాలు పసుల పిచ్చమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దిగొజు నర్సింహచారి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకన్న,ముదిరాజు సంఘం గౌరవ అధ్యక్షులు తవిటి రాములు,నాయకులు కట్టేకొల హన్మంతు,రంగ స్వామి,రంగ శ్రీను,నోముల యాదగిరి,దొంతరబోయిన భాస్కర్,ఉగ్గె నరేష్,కోరే మల్లేశం,తవిటి హరినాదం, ఎండి జహంగీర్,దబ్బేటి రాములు,తవిటీ అచ్చయ్య, బూడిద శేఖర్,గట్టు శేఖర్, తవిటి రాజు,గుండెగాని కిరణ్,తొండల అనిల్, రాచమల్ల ప్రసాద్, లోడి మహేష్,వనం నగేష్,గుర్రాల శ్రీను,తవిటి శంకరయ్య,కప్ప సత్తయ్య,భరత్ తదితరులు పాల్గొన్నారు...

# వ్యాధుల నియంత్రణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







వనమహోత్సవం కార్యక్రమం కింద మన జిల్లాలో వివిధ శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో రోడ్డు పక్కన అవకాశం ఉన్న చోట మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డు ఏర్పాటు చేయాలని అన్నారు.కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద గతంలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్, అటవీ ప్రాంతాలలో నాటిన మొక్కలను పరిశీలించి, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు,కాల్వలు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని, సీజనల్ వ్యాధులను నియంత్రణకు పటిష్టంగా పారిశుధ్య నిర్వహణ అమలు చేయాలని అన్నారు.. గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, నీటి నిల్వలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వైద్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, ఫీవర్ సర్వే నిర్వహించి తీరని వ్యాధి లక్షణాలు గల వారిని ముందుగానే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్స అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కె రవీందర్, వైద్య అధికారులు ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: లక్ష్మీ నగరం గ్రామం నుండి అచ్యుతాపురం గ్రామానికి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు అధికారులను డిమాండ్ చేశారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికలను గ్రామస్తులంతా కలసి బహిష్కరిస్తే, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అచ్యుతాపురం గ్రామానికి వచ్చి గ్రామస్తులతో మాట్లాడి త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చినప్పటికీ, ఇంతవరకు ఇచ్చిన హామీలో పురోగతి లేదని ఆరోపించారు. అదేవిధంగా రోడ్డు నిర్మాణ విషయం గురించి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవట్లేదని, ఇదేవిధంగా కొనసాగితే లక్ష్మీనగరం ప్రధాన రహదారిపై అచ్యుతాపురం గ్రామస్తులంతా కలిసి రాస్తారోకో నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅభివృద్ధి  పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి  :





రామగుండం నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్  కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం  నగరంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండంలో మల్యాపూర్ శివారులో గల స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కలెక్టర్ సందర్శించారు.  రామగుండం నగరం పరిసర గ్రామాలలో సెప్టిక్ ట్యాంకులు శుభ్రం చేసిన తరువాత, వ్యర్థాలను ఇక్కడికి తరలించి ట్రీట్ చేయాలని, ఎఫ్.ఎస్.టి.పి ను మహిళా సంఘాల ద్వారా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పురపాలక కార్యాలయంలో నగర అభివృద్ధి, పారిశుద్ధ్యం, తదితర అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా రామగుండం నగరానికి మంజూరు చేసిన 100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనుల వివరాలు, అమృత్ 2 పథకం క్రింద జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, వన మహోత్సవం కింద మొక్కల పెంపకం, పెండింగ్ పన్ను వసూలు  వివరాలు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల టెండర్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పనులు త్వరగా గ్రౌండ్  చేయాలని అన్నారు.  జంక్షన్ల అభివృద్ధి , సిసి రోడ్లు, బీటీ రోడ్లు, స్టోర్మ్ ,వాటర్ డ్రెయిన్స్ , మీడియన్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ, త్రాగు నీటి సరఫరా  పైప్ లైన్ ఏర్పాటు, తదితర పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.  రామగుండం నగరంలో గోశాల వెనుక వైపు 4 కోట్లతో చేపట్టే ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటుకు తుది ప్రణాళికలను రూపొందించాలని అన్నారు. అమృత్ 2 పథకం కింద 255 కోట్లకు పైగా నిధులతో నగరంలో చేపట్టనున్న ఎస్.టి.పీ నిర్మాణ పనుల పురోగతి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ , పనులు వేగవంతం పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. రామగుండం నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళిక ప్రకారం మెరుగుపర్చాలని అన్నారు. ప్రతి రోజూ ఉదయం వార్డ్ అధికారులు, శానిటేషన్ సూపర్ వైజర్ లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, ప్రతి రోజూ రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, డ్రైనేజీలను క్లీన్ చేయాలని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రామగుండం పురపాలక సంఘంలో ఆస్తి పన్ను , నీటి బిల్లులు, ఇతర ఆదాయ మార్గాల్లో వసూలు చేయాల్సిన బిల్లులు త్వరగా వసూలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.  వన మహోత్సవం కార్యక్రమం క్రింద రామగుండం నగరంలో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.  మహిళా శక్తి కార్యక్రమం క్రింద నగరంలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల ద్వారా వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం గోదావరిఖని ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న 355 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించిన కలెక్టర్ నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, ఇంజనీరింగ్ వింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటేషన్ ఆర్ఐలు, ఈఈ ఆర్ %ద%బీ, డీఈ జాఫర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జావిద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ మీదే రెస్టారెంట్ నిర్మాణం అధికారుల చర్యలు శూన్యం

నోటీసులకే పరిమితం
మున్సిపాలిటీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండానే నిర్మాణం



ప్రజా గొంతుకు న్యూస్ (ప్రతినిధి )జూలై 24/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో 27వ వార్డులో పోస్ట్ ఆఫీస్ నుండి హెడ్ ఆఫీస్ వెళ్లే రోడ్డు పక్కన డ్రైనేజ్ మీదనే టైల్స్ వేసి రెస్టారెంట్ నిర్మాణం అన్ని అంగులతో అనుమతులు లేకుండానే ఏర్పాట్లు జరుగుతున్నాయి. టిపిఓ ని శుక్రవారం చరవాణిలో వివరణ కోరగా నోటీసులు అందజేశామని త్వరలోనే కూల్చివేస్తామని ఎప్పుడూ అన్నది చెప్పలేమని వారు అన్నారు.కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ ని వివరణ కోరగా నోటీసులు అందజేసి కూల్చివేస్తామని చెబుతున్నారు తప్ప ఆచరణలోకి తేవడం లేదు ఎందుకు. పేదవారు చిన్న గుడిసె వేసుకుంటేనే వెంటనే స్పందించి కూల్చివేసే మున్సిపల్ అధికారులు మెయిన్ రోడ్డు మీదనే అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్న పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అది చేస్తాం ఇది చేస్తాం అంటూనే వారికి వెసులుబాటు కల్పిస్తూ అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా వారికి సహకరిస్తున్నారు. ప్రజలచే ఏర్పడ్డ ప్రభుత్వాలు అసలు పనిచేస్తున్నాయా ప్రజలు అధికారులను చులకనగా చూడడం ఏమి బాగోలేదు.మరి ఈ రెస్టారెంట్ కి అనుమతులు ఉన్నాయా లేవా అన్నది పక్కన పెడితే అసలు రెస్టారెంట్ కి అనువైన స్థలమేనా దీన్ని ఏ ఒక్క అధికారి కూడా గమనించకపోవడం విచారకరం. డ్రైనేజీ మీదనే ఈ నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుంది.. డ్రైనేజ్ పై నిర్మాణాన్ని ఆపివేస్తామని నోటీసులు అందజేసి త్వరలోనే కూల్చివేస్తామని 5 రోజులు అవుతుంది మరి నోటీసులు ఇచ్చినరు ఎప్పుడు కూల్చేదెప్పుడు .డ్రైనేజీ పక్కన నిల్చోవాలంటేనే ఇబ్బందికరంగా ఉంటుంది అటువంటిది ఈ స్థలంలో ఈ డ్రైనేజీ మీదనే రెస్టారెంట్ ఏర్పాటు చేస్తుండడంతో పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.   . చిన్న చిన్న కాలువలు ఉన్న దగ్గరే అనేక దుర్గంధ వాసన దోమలతో సతమవుతూ ఉంటాము కానీ ఇక్కడ హైవే రోడ్డు పక్కన మెయిన్ డ్రైనేజీ దాని పైననే అనుమతులు లేకుండానే రెస్టారెంట్  నిర్మాణాన్ని చేస్తున్న కొత్తగూడెం మున్సిపాలిటీ వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం వారి పనితనానికి నిదర్శనం. అక్రమ నిర్మాణాలు ప్రోత్సవించాం అని చెబుతూనే ఇటువంటివి జరుగుతున్నా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ అధికారులు. ఒక రెస్టారెంట్ నిర్మాణం జరగాలంటే ఫుడ్ ఇన్స్పెక్టర్ మున్సిపాలిటీ పర్మిషన్ ఉండాల్సి ఉంటుంది మరి డ్రైన్ ప్రక్కనే ఈ రెస్టారెంట్ నిర్మిస్తుండడంతో ఫుడ్ ఇన్స్పెక్టర్ పరిమిషన్ ఇవ్వకపోవచ్చు అంటే రెస్టారెంట్ కి అనుమతి లేనట్టే. మరి మెయిన్ రోడ్డు మీదనే ఇంత తతంగం  జరుగుతున్న కొత్తగూడం మున్సిపల్ అధికారుల కను దృష్టి పడకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది  ప్రతి మున్సిపల్ అధికారి ఈ అక్రమ నిర్మాణం జరిగే రెస్టారెంట్ ముందు నుండే మున్సిపల్ ఆఫీసుకి వెళ్లాలి మరి వీరి దృష్టి ఇటు ఒక్కసారైనా పడలేదంటారా? ఒకవేళ పడిన నాకేంటి లే అని అనుకున్నారా ఏమో కానీ నిర్మాణం మాత్రం జోరుగా కొనసాగుతుంది. ఇప్పటికైనా కొత్తగూడెం మున్సిపల్ అధికారులు డ్రైనేజీ పై నిర్మిస్తున్న రెస్టారెంట్ నిర్మాణాన్ని నిలుపుదల చేయవలసిందిగా పలువురు కోరుచున్నారు. కొత్తగూడెం పట్టణంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని మున్సిపల్ అధికారులు చెబుతూనె ఉన్నారు మరి ఇటువంటి అనుమతులు లేని బిల్డింగులు రెస్టారెంట్లను మున్సిపల్ అధికారులు ఉంచుతారా తీసివేస్తారా ప్రజలకు ఈ ప్రభుత్వ అధికారులు ఏమి సమాధానం చెబుతారో  వేచి చూడాల్సిందే.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు  గుండు సున్నా



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

తెలంగాణా పై కేంద్రం వివక్ష  ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్రానికి నిధులు తేలేకపోయారుతెలంగాణా కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలికేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయి చూపారని రాష్ట్రానికి పెద్దగా నిధులు కేటాయించపోవడం పై ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం  మల్లు భట్టివిక్రమార్క ఢిల్లీ వెళ్లి మోదీ ని నిధులు కేటాయించలని అడిగినా మోడీ సర్కారు  తెలంగాణా పై దయ చూపలేదన్నారు.. తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్ లో రాష్ట్ర ప్రాజెక్ట్ లకు మొండి చేయి చూపిందని కేంద్రం తెలంగాణా పై వివక్ష చూపుతుందని రాష్ట్రం లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీ లు ఉన్నా తెలంగాణాకు బడ్జెట్ కేటాయించకపోవడం పై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. తెలంగాణా పై బీజేపీ ఎంపీలకు ప్రేమ ఉంటే కేంద్రం తో కొట్లాడి తెలంగాణా కు నిధులు తేవాలని కోరారు లేకపోతే రాజీనామా చేయాలన్నారు, మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్ లో నిధులు మల్లింపుకుంటుంటే మన రాష్ట్ర బీజేపీ ఎంపీ లు అసలు ఏమి పట్టించుకుంటున్నారు తెలంగాణ కు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు

## ఆగస్టు 9న జరిగే ఢిల్లీలో మాదిగల మహా ధర్నా ను విజయవంతం చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్ల శంకర్ మాదిగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్ మాదిగ పిలుపు

ఎస్సీ వర్గీకరణ సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం అది సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రతినిధి బొట్ల శంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్ అన్నారు భువనగిరి కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో బుధవారం రోజున హలో మాదిగ చలో ఢిల్లీ మాదిగల మహా ధర్నాను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, మాదిగ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షుడు భూషి మహేష్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మాదిగ ఉపకులాల న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలుగా లుప్పేరు అని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు 10 సంవత్సరాల క్రితం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి చేయకపోవడం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఏ బి సి డి వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చి మోసం చేసిందన్నారు మాదిగలు విద్యా ఉద్యోగ అవకాశాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు వర్గీకరణ సాధనకై వచ్చేనెల 9న హలో మాదిగ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగలు, మాది ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగాపురం స్వామి, రాష్ట్ర కార్యదర్శి బైరపాక. నాగరాజు, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంగీ స్వామి, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంపల్లి వెంకట్, జిల్లా నాయకులు ఇటికాల శ్రీను, కొంపెల్లి భాస్కర్, వివిధ మండలాల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి, తుడి నారాయణ, చెరిగిపోతుల యాదగిరి, ముదుగుల రామచందర్, బోట్ల పరమేష్, మైలారం రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు

## రుణమాఫీ చేసిన సందర్భంగా అసెంబ్లీ లో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి లడ్డు ప్రసాదం పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే  బీర్ల ఐలయ్య

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)




తెలంగాణ రాష్ట్ర శాసనసభ లోని మంత్రులకు, సభ్యులకు,ఇతరులకు బుధవారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య  యాదాద్రి లక్ష్మీ నర్సింహా స్వామి లడ్డు ప్రసాదం పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారధ్యంలో రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ఇతర పార్టీ ప్రజాప్రతినిధులకు,పోలీసులకు,అసెంబ్లీ స్టాఫ్,జర్నలిస్టులకు స్వామి వారి లడ్డు ప్రసాదం పంపిణీ చేసారని అన్నారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి  నాయకత్వాన రాష్ట్రం సుభిక్షంగా ముందుకు పోతుందన్నారు. రుణమాఫీ చేయడంతో రైతుల కుటుంబాల్లో పండుగ చేసుకుంటున్నారన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ  ప్రకటించినట్లుగా ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశారని అన్నారు.31 వేల కోట్ల రుణమాఫీ చేసినందుకు తెలంగాణ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.దీంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.15 ఆగస్టుతేదీ వరకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు,ఇతర మంత్రులకు రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్.యం.పి.లు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి...



ఆరోగ్యశాఖాధికారి, కె. ప్రమోద్ కుమార్,
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం,పెద్దపల్లిలో జిల్లాలోని ఆర్.యం.పిల అసోసియేషన్ సభ్యులతో డా. కె. ప్రమోద్ కుమార్,జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి, పెద్దపల్లి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, ఆర్.యం.పి.లు వారి పేర్ల ముందు డాక్టర్ అని పెట్టుకోకూడదు, క్లీనిక్ లేదా హాస్పిటల్ అని సైన్ బోర్డ్ పెట్టకూడదు,మెడికల్ షాపులు, ల్యాబ్ లు నిర్వహించరాదు, ప్రిస్క్రిప్షన్ వాడరాదు, ఐ.వి. ఫ్లూయిడ్స్ పెట్టకూడదు, యాంటి బయాటిక్స్ లాంటివి మందులు ఇవ్వకూడదు అని ఆదేశించారు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి అని అన్నారు.లేనిచో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము అని అన్నారు ఈ సమావేశంలో డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి,యస్. వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమో, ఆర్.యం.పి.అసోసియేషన్ అధ్యక్షులు టి.శ్రీనివాస మూర్తి, ఇతర సభ్యులు యస్. రవీందర్ రెడ్డి, ఎ. కనకయ్య, టి. శంకర్,యం. సదానందం, కె.వి.చారి మరియు తదితరులు పాల్గొన్నారు.

# సంబంధిత పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
అంతర్గాం,పాలకుర్తి ఎంపిడిఓ కార్యాలయాలను తనిఖీ...
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం కేటాయించిన విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం, పాలకుర్తి మండలాలోని ఎంపిడిఓ కార్యాలయాలను సందర్శించి గ్రామపంచాయతీ విధుల, మహిళా శక్తి కార్యక్రమం పై సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఏపిఎం లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, విష జ్వరాలు అంటు వ్యాధులు డెంగ్యూ జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని ప్రతిరోజు గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్త సేకరించి సెగ్రిగేషన్ షెడ్డు కు తరలించి కంపోస్ట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో అనుమతి లేకుండా ఎలాంటి ఇంటి నిర్మాణాలు, లే ఔట్ ఉండవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన పనులు చేపట్టాలని, విధులలో ఎక్కడ డార్క్ స్పాట్ ఉండకుండా అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, గ్రాములలో ప్రతి ఇంటికి సురక్షిత త్రాగు నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం కింద అవేన్యూ ప్లాంటేషన్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలు మేరకు గ్రామాలలో మొక్కలు నాటే ప్రక్రియ వారం,పది రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. అవేన్యూ ప్లాంటేషన్ లో 1.5 మీటర్ల కంటే ఎత్తైన మొక్కలను మాత్రమే నాటాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఉపాధి హామీ పనుల కింద చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు ఎప్పటికప్పుడు ఎంబి రికార్డులలో నమోదుచేసి సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పాడు పశువులు, కోళ్ల పెంపకం, ఆహార శుద్ధి కేంద్రాలు, మైక్రో ఎంటర్ప్రైజెస్ మొదలైన వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఇప్పటికే ఎంపిక చేసిన లబ్ధిదారుల అర్హతను మరో సారి ధృవీకరించుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మహిళా సంఘాలకు గ్రేడింగ్ సక్రమంగా అందించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించాలని, పాఠశాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, పాఠశాలలో రెగ్యులర్ గా కమిటీ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశాలలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సంధ్యారాణి, అంతర్గాం ఎంపీడీవో అలిమ్, పాలకుర్తి ఎంపిడిఓ శశికళ, అంతర్గాం మండల పంచాయతీ అధికారి అబ్దుల్ వాజిద్ , పంచాయతీ రాజ్ ఏఈ రాజ్ కుమార్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మురళి, ఏపిఓ రమేష్, ఎడిఆర్డిఓ రవికుమార్ డిపిఎం నాగేశ్వరరావు పి పి ఎం ఎస్ .నరసమ్మ, పాలకుర్తి ఎపిఎం సదానందం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## శాంతిభద్రత పరిరక్షణలో అలసత్వానికి అవకాశం ఇవ్వొద్దు

పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్
ప్రజా గొంతుక న్యూస్/ రామగుండం





రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోనీ డీసీపీ, ఏసీపీ లు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరెట్ లో యు ఐ కేసులు, గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్ సి/ఎస్ టి యు ఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పిఓసిఎస్ఓ కేసుల పరిష్కారం, ఎన్ డి పీ ఎస్ యాక్ట్ కేసుల, ఎన్ ఎచ్ ఆర్ సి,ఎస్ ఎచ్ ఆర్ సి, మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని, నేర చేదన కంటే, నేర నివారణ చాలా ముఖ్యమని తెలిపారు. శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని, పోలీస్ స్టేషన్ లలో బాధితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఎంక్వైరీ చేసి చట్ట పరిధిలో వెంటనే కేసులు నమోదు చేసి వెంటనే సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సీపీ అధికారులకు సూచించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖాలు చేయాలనీ విచారణలో 'పారదర్శకత పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు డ్రగ్స్ డ్రైవ్స్ కూడా నిర్వహించాలి. పెట్రోలింగ్ వాహనాలతో సిబ్బంది నేరం జరిగిన వెంటనే స్పందించాలని సూచించారు. నేర చరిత్ర ఉన్న కేడిలు, బీసీలు, సస్పెక్ట్ షీట్లు ఇళ్లను తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ లలో ఫంక్షనల్ వర్టికల్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి వారం కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పాందర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, ముఖ్యంగా గంజాయితో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్మకాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, సిసిఎస్పి ఎసిపి వెంకటస్వామి ,పెద్దపల్లి జోన్ సీఐ లు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రామచందర్ రావు, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో సబ్ కోర్టు ను ఏర్పాటు చేయాలి




/బార్ అసోసియేషన్ అద్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని జీవో నెంబర్ 50ని రద్దు చేయాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో చౌటుప్పల్ కోర్టు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండవ రెవిన్యూ డివిజన్ చౌటుప్పల్ అనీ ఏసీపి కార్యాలయం మున్సిపాలిటీ కేంద్రం జాతీయ రహదారి ఉన్న ప్రాంతం కాబట్టి చౌటుప్పల్ లో సబ్ కోర్ట్ ఏర్పాటు చేసి కక్షిదారులకు మరింత చేరువలో న్యాయవ్యవస్థ ఉండాలని అన్నారు. కావున సబ్ కోర్ట్ ని చౌటుప్పల్ లో ఏర్పాటు చేయడం వల్ల కక్షిదారులకు మరియు న్యాయవాదులకు అధికారులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. జీవో నెంబర్ 50 రామన్నపేటలో సబ్ కోర్ట్ ని ఏర్పాటు చేస్తూ వెలుబడిన జీవోని వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 60% కేసులు ఉన్న చౌటుప్పల్ జురడిక్షనీ కాదు అని 40% కేసులు ఉన్నటువంటి రామన్నపేట కోర్టుకి సబ్ కోర్ట్ ని ఏర్పాటు చేయడం వల్ల చౌటుప్పల్ కి అన్యాయం జరిగిందని వాపోయారు. మూడు రోజులపాటు కోర్టును బైకాట్ చేస్తున్నామని తెలిపినారు చౌటుప్పల్ లో సబ్ కోర్ట్ ను ఏర్పాటు చేసే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శి జల్లా రమేష్, ట్రెజరర్ పీ మైపాల్ రెడ్డి, ఎగ్జిట్ కమిటీ సభ్యులు జై శేఖర్, జె శ్రీశైలం, రిప్రజెంటేటివ్ అల్లి స్వాతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తి రెడ్డి, ఎలమోని శ్రీనివాస్,తడక మోహన్, బాల్యం వెంకట చలపతి,కానుగుల వెంకటయ్య ఎస్సార్ బిక్షపతి, పి బిక్షమయ్య, వాకటి నరసింహారెడ్డి, బడుగు శ్రీకాంత్, డి శ్రీశైలం, పాల పరమేష్,ఎండి ఖయ్యూం పాషా, రాఘవేంద్ర, మేడి సత్యనారాయణ, జ్యోతి, శ్రీకాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య'.

ప్రజా గొంతుక న్యూస్/ కాల్వ శ్రీరాంపూర్






ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్యను అందిస్తున్నామని, పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. సోమవారం ఆయన పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని (పిటిఎమ్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కృత్యాధార బోధనతోపాటు, పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలను వదిలిపెట్టి, తల్లిదండ్రులు తమ పిల్లల్ని వాహనాల్లో ప్రైవేట్ పాఠశాలలకు పంపించడం ఘోరమైన విషయమన్నారు. గతంలో పిల్లల్ని తీసుకెళ్తున్న ప్రైవేట్ స్కూల్లో వాహనాలు రోడ్డు ప్రమాదాలకు గురై, చాలామంది చిన్నారులు చనిపోయారని, ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రోజురోజుకు వాహనాల ప్రమాద తీవ్రత అధికమవుతున్న దృష్ట్యా, పిల్లల్ని వాహనాల్లో ప్రైవేట్ పాఠశాలలకు పంపించడం అంత మంచిది కాదన్నారు. రోజురోజుకు ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి ఎదురవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల్ని వాహనాల్లో దూర ప్రాంతాల్లోని ప్రైవేట్ పాఠశాలలకు పంపించడం వల్ల వారు తీవ్రంగా అలసిపోవడమే కాకుండా, మానసికపరంగా కృంగిపోతున్నారన్నారు. వారిలో ఎదుగుదల సన్నగిల్లుతోందని, వారి ఉజ్వల భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు ఇకనైనా ప్రైవేట్ పాఠశాలలపై మోజువీడి, తమ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించాలని, వారికి ఉచిత నాణ్యమైన విద్యను అందించాలని ఈర్ల సమ్మయ్య ప్రైవేట్ పాఠశాలలకు పంపించే పిల్లల తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్ పర్సన్ స్వరూప, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

# వర్షం పడితే చిత్తడే...



బి సి కాలనీ రోడ్ బురద మాయం
ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లోని బిసి కాలనీకి వెళ్లే రహదారి గుంతలు, బురద నీటితో ప్రమాదకరంగా మారడంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 80 కుటుంబాలు ఉంటున్న తమ కాలనికి రావడానికి వెళ్లడానికి ఉన్న ఒకే ఒక రహదారి వర్షం పడితే చిత్తడిగా మారి ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. సిమెంట్ రహదారి వేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఏళ్ల తరబడి సమస్య పరిష్కారం కాకుండానే ఉంటుందని పేర్కొన్నారు. వర్షాకాలం వచ్చిందంటే పిల్లలను స్కూళ్లకు తీసుకు వెళ్లడానికి స్కూల్ వ్యాన్లు కూడా రావడం లేదని, మెయిన్ రోడ్డు దాకా పిల్లలను తీసుకువెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలలో జారిపడి పలువురికి గాయాలు కూడా కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ కాలనికి రహదారి వేయించాలని కోరుతున్నారు.

# 306 మంది అభ్యర్థులు డీఎస్సీ పరీక్షకు హాజరు...

డి.ఈ.ఓ –డి.మాధవి.
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో డిఎస్సీ పరీక్షకు 306 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం జరిగిన ఉపాధ్యాయ నియామకాల డీఎస్సీ పరీక్షకు మొత్తం 372 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 306 మంది అభ్యర్థులు హాజరయ్యారని, మంథని జేఎన్టీయూలో 197 మంది అభ్యర్థులకు 152 మంది అభ్యర్థులు, పెద్దపల్లిలోని మదర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాలలో 85 మంది అభ్యర్థులకు 79 మంది అభ్యర్థులు, ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 90 మంది అభ్యర్థులకు 75 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యా శాఖ పరంగా ఒక అబ్జర్వర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, బుధవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డి.ఈ.ఓ. ఆ ప్రకటనలో తెలిపారు.

## మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి...

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :





మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ ఎన్టిపిసి పెర్మనెంట్ టౌన్షిప్ లో మహిళ సాధికారత కార్యక్రమంలో భాగంగా మహిళ, యువకుల ఆరోగ్య సమస్యల పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,,మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, గర్భిణీలు, గర్భస్థ క్యాన్సర్ ఇతర ఆరోగ్య సమస్యలను వివరించారు. ముఖ్యంగా యువతుల బుతుక్రమ సమస్యలు, శు భ్రతపై అవగాహన కల్పించారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రావూఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఆశలత డిప్యూటీ డిఎంహెచ్ఓ అన్న ప్రసన్న, మెడికల్ ప్రొఫెసర్ శ్రీదేవి, జిల్లా మహిళా సాధికారత నిర్వాహకురాలు దయ అరుణ, పెద్దపెల్లి సిడిపిఓ కవిత, రామగుండం సిడిపిఓ స్వరూప రాణి, బాల రక్షణ భవన్ సుగుణ ,కమలాకర్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, సఖి కోఆర్డినేటర్ స్వప్న, డిహెచ్ఈఎం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ లీక్ అయిన ఘటనలో భార్యాభర్తల మృతి

గోపాల్ పేట:– గోపాల్ పేట మండలంలోని మున్ననూరు గ్రామంలో ఇటీవల జరిగిన సిలిండర్ గ్యాసు లీకేజీ ప్రమాదంలో సోద వెంకటయ్య ఇంట్లో మరమ్మతు చేసిన శంకర్ అబ్బాయికి, వెంకటయ్యకు తన భార్యకు గాయాలవగా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడి నుంచి గాంధీ ఆస్పత్రికి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కొరకు వెల్ నెస్ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మంగవారం రోజు వెంకటయ్య కాలిన గాయాలు తట్టుకోలేక చనిపోయాడు అదేవిధంగా చికిత్స పొందుతున్న భార్య చిట్టెమ్మ బుధవారం రోజు ఉదయం 9:00 గంటల సమయంలో గాయాలకు తట్టుకోలేక చనిపోయింది భార్యకు, భర్తకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారని గోపాల్ పేట ఎస్.ఐ హరిప్రసాద్ తెలిపారు

## 'నారాయణ' లో ట్విన్నింగ్ డ్రెస్ కాంపిటీషన్



ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:

విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు మమేకమవ్వాలని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హానా అన్నారు.జనగామలోని నారాయణ పాఠశాలలో డీజీఎం రిజ్వానా ఆధ్వర్యంలో చిన్నారులు,తల్లిదండ్రులకు ఏకరూప దుస్తుల ప్రదర్శన బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫర్హానా మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులతోనే కాకుండా తల్లిదండ్రులతో కూడా చిన్నారులు మమేకమయ్యేలా చూడాలన్నారు.ఏకరూప దుస్తులతో తాము తల్లిదండ్రులు సమానమనే భావన చిన్నారుల్లో కలుగుతుందన్నారు.దీంతో వారు చదువుల్లోను,సమాజంలోనూ చురుకుగా ప్రవర్తిస్తారన్నారు.ఈ మహా యజ్ఞంలో తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి ఉమ్మడి బాధ్యత ఉంటుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫర్హానా,ఈ కిడ్స్ కోఆర్డినేటర్ శిరీష,వైస్ ప్రిన్సిపాల్ శ్రీలేఖ,ఏఓ నరసింహాచారి,ఉపాధ్యాయులు అనిత,మమత, స్వాతి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది బడ్జెట్ కాదది భజ గోవిందం.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్. బడ్జెట్ భజ గోవింద లాగా ఉందని ఎన్డీఏ ప్రభుత్వ వైఖరిని ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ ఎండగట్టారు. లక్షలాదిగా ఉన్న అసంఘటిత కార్మిక వర్గం కాంట్రాక్ట్ వర్కర్లు స్కీం వర్కర్లు కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వ దృష్టిలో లేరా??? అనే అనుమానం కలుగుతుందన్నారు ఎన్నికల్లో స్కీం వర్కర్లను రెగ్యులర్ చేద్దాం కాంట్రాక్ట్ వ్యవస్థ లేకుండా అందర్నీ రెగ్యులరైజ్ చేద్దాం ఔట్సోర్సింగ్ అనే పదం రాకుండా అందరికీ రెగ్యులర్ చేద్దాం సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేద్దాంఅని ఎన్నికల ముందు నమ్మబలికిన ఎన్డీఏ ప్రభుత్వంబడ్జెట్ భజగోవిందము లాగ గుండు సున్నచూపించడం ఆశ్చర్యంగా అస్పష్టంగా ఉందని కడారి సునీల్ కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబటారు. శ్రామిక జనావళి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ఆహారం ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటేనే జీవన మనుగడ .వి. నరేందర్ రెడ్డి .





ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

నిత్యం మనం పోషకాలతో ఉన్న ఆహారం తీసుకుంటేనే జీవన మనుగడ కొనసాగుతుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు హెల్తీ ఫుడ్, అన్ హెల్తీఫుడ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మన పూర్వీకులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వందేళ్లు జీవించారని ఈ కాలంలో కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల ఆయుషు తగ్గిపోతుందన్నారు. ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే మానవ మనుగడకు ప్రమాదం తప్పదన్నారు. విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు అన్ హెల్తి ఫుడ్ తీసుకోవడం వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించడంతో విద్యార్థుల్లో చైతన్యం వెల్లి విరుస్తుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు తీసుకునే పౌష్టికాహారంతో ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. విద్యార్థులు ఎక్కువగా జంక్ ఫుడ్ లకు అలవాటు పడుతూ తమ ఆరోగ్యాలను కాపాడుకోలేక అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థులు చిన్నతనంలోనే కళ్లద్దాలను వాడుతున్నారని, ఉబకాయంతో ఎంతోమంది విద్యార్థులు బాధపడుతున్న సంఘటనలు రోజురోజుకు పెరిగి పోతున్నారని తెలిపారు. మనం తీసుకునే ఆహారం విషయంలో ప్రజలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు విద్యార్థులకు రోజూ అరటి పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషక పదార్థాలను అందించాలని కుర్కురేలు ఐస్ క్రీములు, చాక్లెట్లతో పాటు జంక్ ఫుడ్ లకు దూరంగా ఉంచాలని కోరారు. అనంతరం విద్యార్థులు వివిధ వివిధ సబ్జెక్టుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## 10 ఏళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజా స్వామ్యం కనిపిస్తుంది..

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- 10 ఏళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజా స్వామ్యం కనిపిస్తోందని, బీఆర్ఎస్ హయంలో శాసనసభలో ప్రొటెస్ట్ చేస్తే సస్పెండ్ చేసే వారని, తెలంగాణ ఏర్పడిందే నియామకాల మీదని అలాంటి నియామకాలపై అధికారంలో వున్నపుడు బీఆర్ఎస్ స్పందించలేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి ఆరోపించారు.బుధవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ అధికారం రాగానే 30 వేల ఉద్యోగాలతో పాటు, జాబ్ నోటిఫికేషన్లు ఇచ్చామన్నారు. అధికారం పోయాక బీఆర్ఎస్ నేతలకు నిరుద్యోగులు గుర్తుకు వచ్చి ప్రొటెస్ట్ చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లుగా ఉద్యోగాల భర్తీని పట్టించుకోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ కోసం డిమాండ్ చేయడం విడ్డూరమన్నారామె.అసెంబ్లీ పోడియంలోకి వెల్లినా.. ప్లకార్డులు ప్రదర్శించినా.. గత ప్రభుత్వం సస్పెండ్ చేసేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయడంలేదని ఆమె అన్నారు. గతంలో నిరసనలను అనగదొక్కిన బీఆర్ఎస్ ఇప్పుడు నిరసనకు దిగడం ఆశ్చర్యకరమన్నారు. బీఆర్ఎస్ నిరసనలతో రాష్ట్రంలో ఎంత ప్రజా స్వామ్యం వుందో అర్థం అవుతుందని, ఉద్యోగాల భర్తీలో వున్న చిక్కు ముడులను విప్పి నియామకాలు చేపట్టామని చెప్పారు. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. తండాల్లో జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చర్యలు చేపడుతున్నామని, తండాలను రెవెన్యూ గ్రామాలుగా మార్చే అంశం చర్చిస్తున్నామన్నారు. 1936 నాటి రెవెన్యూ గ్రామాలే ఇంకా కొనసాగుతున్నాయని ఆమె వ్యాఖ్యానించారు.కాగా దివ్యాంగులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలు సరికాదని, దివ్యాంగులను కించపరిచేలా ఉన్నాయని.. దీని వెనుక వేరే ఆలోచన కనిపిస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్లో ఫ్యూడల్ భావజాలం ఉందని, ఆమె తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. దేవుడు ఇచ్చిన జన్మకు ఎవరు ఏం చేస్తారన్నారు. ఇప్పటికైనా అలాంటివి మానుకోవాలన్నారు. దివ్యాంగులుగా ఉన్న ఎంతోమంది గొప్ప స్థానాలకు వెళ్లారని, ఇతరుల సమర్థతను గుర్తించాలన్నారు. ఈ విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి స్పష్టం చేశారు.

## వన మహెూత్సవం పైన పారిశుద్ధ్యం పైన సమావేశం నిర్వహించిన మండల అభివృద్ధి అధికారి ఎండి నిరంజన్ వలి



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి/ఆత్మకూర్( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలో మండల పరిషత్ ఆఫీసులో మన మహెూత్సవం మీద పారిశుధ్య మీద మండల అభివృద్ధి అధికారి ఎండి నిరంజన్ వలి మాట్లాడుతూ వన మహెూత్సవంలో భాగంగా గ్రామానికి ఇచ్చిన మొక్కల టార్గెట్ ను పూర్తిచేయాలని అదేవిధంగా వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ సెక్రెటరీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలపడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఓ పద్మావతి, ఏపీవో బొడిగె రమేష్, టి ఏ లు మల్లేష్, శ్రీశైలం, యాదిరెడ్డి, నిర్మల పంచాయతీ సెక్రెటరీ లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ సన్మానించిన కొంకి వెంకటేష్



గోపాల్ పేట:– తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా నియమితులై ప్రమాణ స్వీకారం చేసి మొట్ట మొదటిసారిగా వనపర్తి కి వచ్చిన శివసేన రెడ్డి ని మండలానికి చెందిన జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్ శాలువాతో సన్మానించి వారికి అభినందలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లా లో మండలానికి ఒక స్పోర్ట్స్ స్కూల్ కావాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల పైలాన్ పార్కులో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ కమిటీ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరెడ్డి మాజీ జడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ యాట యోగానందం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్ మాజీ రైతు సమితి కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్ సభ్యులు ముప్పిడి శ్రీనువాస్ గౌడ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్ సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్ కానుగు బాలరాజు బాతరాజు యాదయ్య శ్రీధర్ రెడ్డి గంగాదేవి రమేష్ ఎంఎస్ గౌడ్ వెంకట్ గౌడ్ తూర్పునూరు మల్లేష్ ఎండి అత్తర్ పాషా యువజన నాయకులు డి శంకర్ రామచంద్రన్ కృష్ణ వీరేశం లింగస్వామి ఆర్ ముత్యాలు సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్ జానీ వినోద్ డి రాజు కే శివకుమార్ నూనె వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు ఏం పాపం చేశారు

కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ కు జరిగిన అన్యాయంపై నిలదీసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు బుధవారం కోరుట్ల పట్టణంలోని స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని అన్నారు మూడవ విడత అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై స్పందిస్తూ తెలంగాణ ప్రజలు ఏం పాపం చేశారనిబీజేపీ కేంద్రం ప్రభుత్వం ఇంతలా అవమానిస్తున్నారు అని అన్నారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విభజన హామీ లో భాగంగా ఐటిఐఆర్ ప్రాజెక్టుతో పాటు మరెన్నో ప్రాజెక్టులు పొందుపరిచిందని అన్నారు రాష్ట్రానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులు ప్రధానమంత్రి సంబంధిత శాఖల అధికారులను పలుమార్లు కలిసి రాష్ట్రానికి నిధులు కేటాయించాలని ప్రాజెక్టులు మంజూరుచేయాలి అని అభివృద్ధికి నిధులుఇవ్వాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు ప్రధానంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు మూసీ నది అభివృద్ధికి అలాగే రీజనల్ రింగ్ రోడ్ మెట్రో విస్తరణ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వరంగల్ ఎయిర్పోర్ట్ లతో పాటు రైతుల అభివృద్ధి కోసం గిట్టుబాటు ధర కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక వైద్యం ఆరోగ్యం విద్య ఉపాధి కల్పనలకోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన ఒక్క రూపాయి విదిలించ లేదని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలను చిన్న చూపు చూస్తే బిజెపి ముక్తతెలంగాణ అనే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది బిజెపి పార్లమెంటు సభ్యులు ఎన్నికయ్యారని అందులో ఇద్దరు కేంద్ర మంత్రి పదవులు కూడా అనుభవిస్తున్నారని వీరంతా ఏం చేస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా తన మంత్రివర్గ సహచరులను కానీ పార్టీ శాసనసభ్యులను కానీ ప్రతిపక్ష శాసనసభ్యులను కానీ కలిసేవారు కాదని నియంతలా పరిపాలించి రాష్ట్రాన్ని దివాలా తీయించాడని దేశంలో నరేంద్ర మోడీ కూడా ఇలాంటి నియంత పాలన్నే సాగిస్తున్నాడని రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కానీ బిజెపి పార్లమెంటు సభ్యులు గానీ ప్రధానమంత్రిని కలిసి మా రాష్ట్రానికి ఈ ప్రాజెక్టుల అవసరం మా తెలంగాణ ప్రజల బాగోగుల కోసం కేంద్ర ప్రభుత్వం విధిగా నిధులు కేటాయించాలిఅని కోరే సాహసం ఎవరికీ లేదని ప్రధానమంత్రి వీరికి సమయం కూడా ఇవ్వడం లేదని దీనికి ఉదాహరణ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని అన్నారు ఆ పార్టీ బిజెపిలో కనుక ప్రజాస్వామ్యమే ఉండి ఉంటే రాష్ట్రం నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రధానమంత్రిని ఒప్పించి నిధులు తెచ్చేవారని అన్నారు బిజెపికి తగిన బుద్ధి చెబితేనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు ఈ విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఎలేటి మహిపాల్ రెడ్డి యువజన కాంగ్రెస్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కాస సంజీవ్ తేలు రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు

# పాఠశాల హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్య పై పెద్దపల్లి, సుల్తానాబాద్,ఓదెల మండలాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల తనిఖీ నిర్వహించిన కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల వివరాలను కలెక్టర్ కు వివరించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపొందించే విధంగా నీతి కథలు, మోరల్ స్టడీస్ బోధించాలని, విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. వచ్చే నెల రోజుల వ్యవధిలో ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులందరూ ఆంగ్లం, తెలుగు అక్షరాల గుర్తింపు, చదువడం, రాయడం వంటి కనీస విద్యా ప్రమాణాలు పూర్తి స్థాయిలో సాధించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

**ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్**





యువతకు స్ఫూర్తి యువ నాయకులు తెలంగాణ రాష్ట్ర తొలి ఐటీ పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అని బి.ఆర్.ఎస్ మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మాజీ ఎంపీటీసీ సూరా శ్యామ్, లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం పార్టీ శ్రేణులు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారాధ్యంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించిన యువ డైనమిక్ లీడర్ కేజీఆర్ అని యువతకు స్ఫూర్తిగా నిలిచి అనేక ఐటి పరిశ్రమలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసిన మహోన్నత నేత అని కొనియాడారు. వేల కోట్ల రూపాయలతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలని సంకల్పంతో పరిశ్రమలను నెలకొల్పారని, అంతేకాకుండా తండ్రికి తగ్గ తనయుడిగా రాణించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తిని ప్రపంచ దేశాలను సైతం మెప్పించి తెలంగాణకు పరిశ్రమలను తెచ్చిన నేత అన్నారు. ముందు ముందు యువతకు స్ఫూర్తిగా నిలిచి రానున్న రోజుల్లో మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటున అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీపీ పాల రామా రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపెల్లి గుణపతి, రేవెల్లి తిరుపతి, పసిడ్ల సంపత్, శీలం శంకర్, గొట్టం మహేష్, సాజిద్, మమ్మద్ రఫీక్,బోయిని రాజమల్లయ్య, గందే మల్లికార్జున్, సతీష్, ఆరపల్లి రాకేష్, కాంపల్లి రాజు, బైరగోని ప్రభాకర్ గౌడ్, లతోపాటు పెద్ద సంఖ్యలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు ఇవ్వకపోవడం బాధాకరం

మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించింది నీళ్లు నిధులు నియామకాల కోసమని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు అని కోణాల్లోనూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిరాశే ఎదురైందని, ఏ ఒక్క రంగానికి కూడా ప్రాధాన్యత ఇవ్వలేదని మండిపడ్డారు తెలంగాణకు నిధుల కేటాయింపు ఊసే లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రకటించిన 2024-2025 బడ్జెట్ పూర్తి నిరాశాజనకంగా ఉందని అన్నారు విభజన హామీలు, హక్కుగా తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి ప్రస్తావించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై ఎలాంటి భరోసా ఇవ్వలేదని విమర్శించారు.కేంద్ర బడ్జెట్లో తెలంగాణ ఊసేలేదే కేవలం కుర్చీ కాపాడుకోవడానికి ఆంధ్ర బీహార్ల బడ్జెట్ లాగా ఉందని , తెలంగాణపై బిజెపి ప్రభుత్వానికి ఎందుకు ఇంత చిన్నచూపు అని ప్రశ్నించారుతెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఎదుట ధర్నా చేస్తుంటే బిజెపి ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారుపెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్లో సింగరేణి కార్మిక గురించి మాట్లాడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు,మంత్రి శ్రీధర్ బాబు,పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రామారావు నాయకత్వంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కోట సత్యనారాయణ రెడ్డి,చోపరి రాజయ్య,బోధకుంటి చిన్న స్వామి ,గాజుల శివశంకర్ , పడాల రాజు,తీర్థలా రాజారామ్,గోపతి మల్లయ్య , బుద్దె రామస్వామి,ముద్దసాని చేరలు,రాంనేని కుమార్ గంధం మల్లయ్య ,మారం తిరుపతి రెడ్డి,బోగే సురేష్ కర్ర లక్ష్మ రెడ్డి,మల్లేశం , వంగ శ్రీను,గుండవేణి కానుకయ్య ,తుమ్మల బాపు హన్మాంతారావు,రాజికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల లో ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**ప్రజా గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం :**

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో యంగ్ అండ్ డైనమిక్ లీడర్,తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదిన వేడుకలను బారాస నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్ల మైసయ్య,నల్ల లక్ష్మయ్య,వంగ సతీష్,లింగమూర్తి,రావుల మల్లికార్జున్,నల్ల స్వామి,సుధాకర్, నల్ల కుమార్,ఎద్దునూరి నరేష్, దీకొండ నరేష్,శివరాత్రి సిద్ధులు, గణేష్,నరేష్,మైనార్టీ నాయకులు ఎండి అజాం,ఎండి రియాజ్,ఎండి అంజాద్,ఎండి అక్బర్,ఎండి ఇమ్రాన్,యువ నాయకులు గొంగళ్ల రాజు,నల్ల విజయ్,దామరూపుల దశరథ, దేవర ప్రశాంత్,చిటూరి అమృత్,లక్ష్మణ్,అనిల్,శివ కరుణాకర్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా లో అకౌంట్ లో పోస్ట్ పెట్టినా ఐ ఎ ఎస్ అధికారి స్మిత్ సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన సింగారం రమేష్

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలో వికలాంగుల హెల్పింగ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు సింగారం రమేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వికలాంగులను కించపరుస్తూ తన సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ పెట్టిన ఐ ఏ ఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని , ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు . వికలాంగుల మీద ఇంకా చిన్న చూపు ఎప్పటికి మారుతుందో అని ఆవేదన వ్యక్తం చేశారు . ఉన్నత విద్యను అభ్యసించిన స్మిత సబర్వాల్ కనీస అవగాహన లేకుండా మాట్లాడడం చాలా బాధాకరమని అన్నారు . రాష్ట్రంలో వికలాంగులపై దాడులు చేసిన , అవమానకరంగా మాట్లాడిన వారిని కఠినంగా శిక్షించే చట్టం తేవాలని ప్రభుత్వ పెద్దలకు మనవి చేశారు . ఈ కార్యక్రమంలో వికలాంగుల హెల్పింగ్ సొసైటీ మండల కన్వీనర్ లోడి ధనంజయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# అంగన్‌వాడీ కేంద్రాల్లో 'అమ్మ మాట అంగన్‌వాడీ బాట:: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

ఒత్తిడి లేని ఆహ్లాదకరమైన విద్యా కేంద్రాలుగా అంగ న్వాడీలను తీర్చిదిద్దాలి.
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 24: రెండున్నరేళ్ల వయసు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితుల య్యేలా అంగన్‌వాడీ కేంద్రా లను ప్రభుత్వం తీర్చిదిద్దు తోందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు.బుదవారం ములుగు మండలం జంగాలపల్లి లోని, గోవిందరావు పేట మండలం, చాల్వాయి హాస్టల్ గడ్డ లోని,అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ చేసి పెయింటింగ్ జరుగుతున్న సరళిని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. పరిశీలించి పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా గీస్తున్న ఈ చిత్రాల పెయింటింగ్ నాణ్యంగా, ఆకర్షణీయంగా వచ్చేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒత్తిడి లేని ఆహ్లాదకరమైన విద్యా కేంద్రాలుగా అంగన్వా డీలను తీర్చిదిద్దే లక్ష్యం తో ఆట, పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యకు అంగన్వాడీ ల ద్వారా అందించేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే పూర్వ ప్రాథమిక విద్యను పిల్లలకు అందించేందుకు జిల్లా లోని అంగన్వాడీ టీచర్లకు ముందు గానే శిక్షణ ను పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అదే క్రమంలో జిల్లా లోని అంగన్ వాడే కేంద్రాలను ఆహ్లాదకరం గా మలిచేందుకు, పిల్లలను ఆకర్షించేలా వివిధ చిత్రాలను పెయింటింగ్ వేయించడం జరుగుతుందని అన్నారు. మొదటి విడతలో జిల్లాలో 48 అంగన్వాడీ కేంద్రాలలో పిక్టోరల్ పెయింటింగ్స్ వేస్తున్నట్లు తెలిపారు. చదువు, ఆరోగ్యంతో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు, నూతన బోధన పద్ధతులతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రతి అంశంలోనూ మెరుగుపడు తున్నాయని అన్నారు. ఓ వైపు అంగన్‌వాడీ కేంద్రాలను కొత్త విధానంలోకి తీసుకురావడంతో పాటు, మరోవైపు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం 'అమ్మ మాట%-% అంగన్‌వాడీ బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో వినూత్నంగా స్మార్ట్ వాల్ పెయింటింగ్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయం లోనే ఎక్కువ చిత్రాలు పెయింటింగ్ చేయించి త్వరితగతిన ఈ పెయింటింగ్ కార్యక్రమాలను పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశా లల్లో సుందరీకరణ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అమ్మా మాట అంగన్వాడీ బాటలో భాగంగా రాబోతున్న ఈ అంగన్వాడీ కేంద్రాల్లో మన జిల్లా అన్నీ అంశాల్లో ముందంజలో ఉండేలా జిల్లా స్థాయి అధికారుల దగ్గరనుండి అంగన్వాడీ టీచర్ వరకు ప్రతీ ఒక్కరూ భాధ్యతగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా, సి డి పి ఓ స్వాతి, కాంట్రాక్టర్ విజయ రామ్ రెడ్డి, తదితర పాల్గొన్నారు.

## మండలంలో మలేరియా,డెంగ్యూ,సికిల్ సెల్ ఎనీమియా కార్యక్రమం



మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన డాక్టర్ అమర్ సింగ్
ప్రజా గొంతుక జూలై 24 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర మలేరియా,డెంగ్యూ సికిల్ సెల్ ఎనీమియా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ వారి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ తో కలిసి మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించరు.పీహెచ్సీలో డాక్టర్ సాయి కళ్యాణ్ నీ మలేరియా,డెంగ్యూ,సికిల్ సెల్ ఎనీమియా కార్యక్రమాలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.తదుపరి పీహెచ్సీ సిబ్బంది తోపాటు పీహెచ్సీ పరిధిలోని తిమ్మంపేట సబ్ సెంటర్ లోని గుండాలపాడు గ్రామాన్ని సందర్శించి అక్కడ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి లార్వా కలిగిన కంటైనర్లను కనుగొని వాటిని డిస్ట్రాయ్ చేసి,ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కలిగించినారు.ఈ సందర్భంగా డాక్టర్ సాయి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆ గ్రామంలో హెల్త్ క్యాంపు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ తో పాటు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్,పీహెచ్సీ వైద్యులు డాక్టర్ సాయి కళ్యాణ్ మరియు పీహెచ్సీ సిబ్బంది ఆశలు పాల్గొనడం జరిగినది.

# మృతురాలు పిచ్చమ్మ కుటుంబానికి ఆర్థిక చేయూత

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల నరసింహ,రాములు,లక్ష్మణ్,స్వామి తల్లి పిచ్చమ్మ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతురాలు పసుల పిచ్చమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగొజు నర్సింహచారి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పిఎసి ఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకన్న,ముదిరాజు సంఘం గౌరవ అధ్యక్షులు తవిటి రాములు,నాయకులు కట్టేకొల హన్మంతు,రంగ స్వామి,రంగ శ్రీను,నోముల యాదగిరి,దొంతరబోయిన భాస్కర్,ఉగ్గె నరేష్,కోరే మల్లేశం,తవిటి హరినాదం, ఎండి జహంగీర్,డబ్బేటి రాములు,తవిటీ అచ్చయ్య, బూడిద శేఖర్,గట్టు శేఖర్, తవిటి రాజు,గుండెగాని కిరణ్,తొండల అనిల్, రాచమల్ల ప్రసాద్, లోడి మహేష్,వనం నగేష్,గుర్రాల శ్రీను,తవిటి శంకరయ్య,కప్ప సత్తయ్య,భరత్ తదితరులు పాల్గొన్నారు...



## మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు.





ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, యువ నాయకులు , మాజీ మంత్రికేటీఆర్ జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ పెద్దపల్లి పట్టణ , మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ మమత రెడ్డి హాజరై, జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి, కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ, మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఐటీ రంగాన్ని దేశంలో అగ్ర భాగాన నిలబెట్టారని, మున్సిపల్ పట్టణ విభాగంలో అనేక మార్పులు చేర్పులు చేసి విధానంలో సరళికృతం చేశారని, అంతేకాకుండా ప్రస్తుతం కాంగ్రెస్ చేస్తున్న అబద్ధాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వాస్తవాలను ప్రజలకు వివరించడంలో దిట్టగా ఉంటూ, పార్టీని ముందుకు నడిపిస్తున్న యువ నాయకుడని పేర్కొన్నారు. అనేక పరిశ్రమలను తెలంగాణకు రప్పించి, ఉద్యోగ అవకాశాలను సృష్టించాడని, రాబోయే రోజుల్లో దేశంలోనే ప్రముఖ నాయకుడిగా వెలుగొందాలని కోరుకుంటూ, ఇలాగే మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, ఎల్లకాలం చల్లగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, కౌన్సిలర్లు పస్తెం హనుమంతు, పెంచాల శ్రీధర్, పెద్ది వెంకటేష్, పూదరి చంద్రశేఖర్, నాంసాని సురేష్ బాబు, రేవల్లి స్వామి, కనుకుర్తి కార్తీక్ , కో ఆప్షన్ సభ్యులు రహీం, జావిధు బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు వెన్నం రవి, కాశీ పాక వాసు, పల్లె మధు, కమటం శ్రీధర్, లవన్ కుమార్, నాగరాజు, అఖిల్, ముభాషీర్, శ్రీనివాస్, కర్రె దేవేందర్ రెడ్డి, మహేష్ లు మరియు మండల పార్టీ నాయకులు సలేంద్ర రాములు,పెగడ శ్రీనివాస్, అంజయ్య, చాంద్ సల్లు , ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రైతులు నష్టపోకుండా చూడాలి తుడి మెగా రెడ్డి



గోపాల్ పేట:- మండల కేంద్రంలోని బ్యాంకు మేనేజర్లతో రైతుల రుణమాఫీ వివరాలు అడిగి తెలుసుకున్న శాసనసభ్యులు మెగా రెడ్డి ఏ.పీ.జీ.వి బ్యాంకు లో 2665 రైతుల అకౌంట్స్ 1 లక్ష వరకు 14.98 కోట్ల రూపాయలు రుణమాఫీ కావడం జరిగింది ఎస్.బి.ఐ బ్యాంకులో లక్ష వరకు రైతుల 18 అకౌంట్స్ లో 12.73 లక్షలు రుణమాఫీ కావడం జరిగింది అని తెలియచేసారు మెగారెడ్డి రైతులతో మాట్లాడుతూ రుణమాఫీ గురించి అడగడం జరిగింది. వారు కొన్ని సందేహాలను తెలియజేశారు. సంబంధించిన అధికారులు కలిసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్య శిలా రెడ్డి, టౌన్ అధ్యక్షులు శివన్న, ఉపాధ్యక్షులు మంగదొడ్డి నాగ శేషు, కేతేపల్లి వెంకటయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ యం.ప్రవీణ్ కుమార్, కొంకలి వెంకటేష్, తెలుగు బలయ్య, శ్రీశైలం, శివాలు, శివుడు, కావెల రాములు, తిరుపతి ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు బదిలీలు సహజం,జ్ఞాపకాలు పదిలం



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని ,పనిచేసిన కాలంలో విద్యార్థుల మదిలో మన జ్ఞాపకాలు పదిలంగా వుంటాయని అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ యాష్మిన్ సుల్తాన అన్నారు.బుధవారం ధర్మకంచ ఉన్నత పాఠశాలలో జరిగిన వీడ్కోలు ,ఆహ్వాన అభినందన సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన యాష్మిన్ సుల్తాన మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా విద్యార్థులకు ఉత్తమమైన విద్యా బుద్ధులు నేర్పి బదిలీలలో వేరేపాఠశాలలకు వెళ్లిన వారికి అభినందనలు,బదిలీలలో ఈ పాఠశాలకు విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భం గా బదిలీలలో వెళ్లిన ఉపాధ్యాయులు నర్సింహులు,బాల రాజు,మారుతి ప్రసాద్ నీరజ,లింగా రెడ్డి ,శ్రీవేణి ,రాములు,భవాని , ఆరిఫ్ లకు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు.అలాగే నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులు కరుణ,చంద్రశేఖర్ రావు,రమేష్,లింగం,చంద్రకళ,నిర్మల ,లలిత,విజయ్ కుమార్,ఉపేందర్ రెడ్డి తదితరులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో భూపతి ,నరేందర్,శేషుకుమార్ ,లక్ష్మీ ,ఉమాదేవి,తహెరా జహాన్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమం ప్రపంచ చరిత్రలో శిలాశాసనం

సంగిశెట్టి క్రిస్టఫర్
యాదాద్రి భువనగిరి జులై 24.ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతిబిడ్డ ఈ నేలతల్లి చనుబాల రుణం తీర్చుకునేందుకు నెత్తురు పగిలిన నెత్తురు ఓడిన తాను ఓడకూడదు అనుకున్నా బిడ్డలు తమ ప్రాణాలను పూచిక పుల్లతో సమానంగా భావించి తన జీవితాన్ని కుటుంబాల్ని భవిష్యత్తు పణంగా పెట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదిన త్యాగధనులు ఉన్న గడ్డ తెలంగాణ ఈ పోరాటంలో ఎందరో వీరులు మేలుకొని ఉద్యమకారులు ఆశించిన తెలంగాణ బానిస సంకెళ్లు తెగి స్వరాష్ట్ర సాధన సాధించడమనే ఒకే ఒక్క ఆకాంక్షలతో ప్రాణాల సమిధన చేశారు తెలంగాణ రాష్ట్ర సిద్ధిస్తే తాము కోరుకున్న ఆశయాలు సిద్ధిస్తాయని లక్ష్యంతో ప్రాణాలను తృణ.ప్రాయంగా భావించి భవిష్యత్ తరాల కోసం నెత్తిటి దీపాలై వెలుగుల పంచారు. కానీ నయ వంచన కుట్ర రాజకీయాల్లో ఉద్యమ ముసుగులో దాగిన రాజ్యాధికార కాంక్షలకు దోపిడీలో ఉద్యమకారుల త్యాగాలు కనుమరుగయ్యాయి ఈ కొత్త వెలుగుల నీడలో పోరాట యోధుల ఉసురు మరుగయ్యింది దశాబ్దం కాలం తర్వాత తెలంగాణ కొత్త వెలుగు వచ్చిందని. ప్రజలు కోరుకున్న తెలంగాణ సిద్ధించింది అన్న సంబరాలు తెలంగాణ ప్రజల గుండె చప్పుడు నినందిస్తున్నాయిఈ గడ్డమీద పుట్టిన బిడ్డలు తమ చదువులు మానుకొని ఉద్యోగాలు ప్రయత్నాలు వదులుకొని కంచెలు దాటి బుల్లెట్లకు ఎదురు నిలబడి పోరాడిన సందర్భంగా ప్రతి తెలంగాణ బిడ్డ మరవని జ్ఞాపకం తెలంగాణ బిడ్డను మరో తెలంగాణ పోలీసు చేయి చేసుకోలేక తుపాకితో కాల్చుకున్న ఆరుదైన ఉద్యమం చరిత్ర తెలంగాణది గత చరిత్రను వదిలి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యమకారులు అమరుల కుటుంబాలది క్రియాశీలక పాత్ర మరువనిది ఇప్పటికీ ఆలస్యమైంది ప్రభుత్వం వెంటనే ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అసెంబ్లీలో ప్రకటన చేసి మరో చరిత్ర తిరగరాయాలి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కృష్ణఫర్

## అథ్లెటిక్స్ క్రీడాకారులతో ముచ్చటించిన ప్రధాని మోడీ



ప్రజా గొంతుక న్యూస్

ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఒలింపిక్స్ 2024లో పాల్గొనేందుకు పారిస్ వెళ్తోన్న భారత అథ్లెట్లతో ప్రధాని మోడీ బుధవారం రోజున ముచ్చటించారు. జట్టులో మొత్తం 28 మంది సభ్యులుండగా గత ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ జావెలిన్ ప్లేయర్ నీరజ్ చోప్రా భారత్‌కు నాయ కత్వం వహిస్తున్నారు. క్రీడా రంగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి దేశానికి గర్వకారణం కావాలని మోడీ ప్లేయర్లకు పిలుపు నిచ్చారు. మెడల్స్‌తో తిరిగి రావాలని ఆకాక్షించారు.

## కేటీఆర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీ రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా బి ఆర్ యస్ యూత్ ఓదెల మండల అధ్యక్షులు మల్లికార్జున స్వామి ఆలయ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ,, జన్మదిన పురస్కరించుకొని మల్లికార్జున ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించినారు అనంతరం కేక్ కట్ చేసి కే.టి.రామారావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని చెప్పి ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మ్యడగొని శ్రీకాంత్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండేటి మధు యాదవ్ ఓదెల గ్రామ అధ్యక్షుడు పోలోజు రమేష్, బుద్దే పోశెట్టి ఓదెల టెంపుల్ డైరెక్టర్ లు చింతం, వెంకటస్వామి,చింతం మొగిలి మద్దెలశ్రీనివాస్,మెరుగు మణికంఠ,కర్ణకంటి అంజిరెడ్డి, రాచర్ల కుమార్,భోగి సదనందం గడ్డం అజయ్,జీడి శివరాజ్ గడ్డం శ్యామ్ శ్రావణ్,రవి అరవింద్ కిరణ్ ప్రవీణ్ రవితేజ తదితరులు పాల్గొన్నారు







# తెలంగాణ రాష్ట్రంపై ఎప్పుడూ విషం జిమ్ము తున్న ప్రదాని మోడీ : ములుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఎండి చాంద్ పాషా

చేతగాని బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 24: కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి మొండి చేయి చూపారని కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ మాట్లాడుతూ, బడ్జెట్లో ములుగు జిల్లా కు మొండి చేయి చూపారని, మోడీ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ప్రధాన మంత్రి ఆ లేక కొన్ని రాష్ట్రాలకేనా అని ప్రశ్నించారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు తిరస్క రించిన బలహీన ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ తన కుర్చీని కాపాడుకునేందుకు కొన్ని రాష్ట్రాల సీఎంలకు భయపడి ఆ రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తు న్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపి పార్టీకి 8 ఎంపీ సీట్లు ఇవ్వగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణ సమ్మక్క, సారక్క గిరిజన యూనివర్శిటీ పేరు పలకకపోవడం, చిల్లి గవ్వ కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా అగ్ర నేత రాహుల్ గాంధీ , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పదే,పదే చెప్పిన మాట, మోడీ మన రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చిండు అని, అదే మాట నేడు నిజమైందని అన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చింది అంతే కాకుండా తెలంగాణ ప్రభుత్వం 6 గ్యారంటీ లు అమలు చేస్తుందని, అంతే కానీ ఇచ్చిన మాట తెప్పే బీజేపీ లాగా చేయమని ,ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడో అమలు చేసిన గిరిజన యూనివర్శిటీ నీ ఇప్పటికీ పనులు ప్రారంభించక పోవడం సిగ్గు చేటని అన్నారు.ఈ విషయం పై మన రాష్ట్రం లో ఉన్న 8 మంది ఎంపీలు గాడిద గుడ్డు పికడానికి తప్ప, దేనికి పనికి రాని దద్దమ్మలు అని, తెలంగాణకి చెల్లి గవ్వ కూడా తేని వాళ్ళు వెంటనే రాజీనామా చేయాలని లేదంటే రాష్ట్ర జిల్లా మండల వ్యాప్తంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు.ఎందుకు పనికి రాని ఎంపీలు ఈటెల రాజేందర్, బండి సంజయ్, అరవింద్ ఇంకా ఊరు, పేరు లేని కొందరు ఎంపీలు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి, ములుగు మాజీ ఎంపీటీసీ మావురాపు తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు కంబాల రవి, ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, మైనారిటీ సెల్ నాయకుడు ఎండీ షకీల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెళ్ళ భరత్, కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా, మాజీ ఎంపీటీసీ రాజు, కొండెం రవీందర్ గారు బోయిని రాజు, మండల నాయకులు జక్కుల రమేష్ సలీం, పాల్గొని బీజేపీ మోస పూరిత ప్రభుత్వాన్ని విమర్శించారు.

## బాలుడిని పనిలో పట్టుకున్న ఓనర్ పై కేసు

ఏదుల:- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం ఏదుల గ్రామం లో ముస్కాన్ టీం తనికి చేస్తు మెయిన్ రోడ్ పై ఉన్న శ్రీ ఆంజనేయ బైక్ పాయింట్ దగ్గరికి వెళ్లి చూడగా బైక్ మెకానిక్ షాప్ ఓనర్ జానీ తక్కువ వయస్సు ఉన్న బాలుడు తో పని చేయించుకుంటు అధికారులకు పట్టుబడ్డాడు బాల కార్మిక చట్టం ప్రకారం అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు

## డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి : వరంగల్ 2 డిపోడి ఎం శ్రీమతి వి. జ్యోత్స్న

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 24: గురువారం రోజున 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న తెలిపారు.గురువారం నేడు ఉదయం 11 గంటల నుండి, 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. వరంగల్ 2డిపో పరిధిలోని ములుగు జిల్లా ప్రయాణికులు తమ సమస్య లను నేరుగా తెలపవచ్చని సలహాలు, సూచనలు కూడా ఇవ్వొచ్చని ఆమె కోరారు .99592 26048 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడొచ్చని, కావున ఈ అవకాశం సద్వి నియోగం చేసుకొనగలరని, డిపో మేనేజర్ వి. జ్యోత్స్న తెలియజేశారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు: డి.ఎస్.పి సురేష్ కుమార్ రెడ్డి.

గంజాయి నాటు సారా రవాణా చేస్తే కఠిన చర్యలు

(ప్రజా గొంతుక న్యూస్) (, ప్రతినిధి పోలవరం)

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి సురేష్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఏలూరు జిల్లా కలెక్టర్ వేత్రి సెల్వి, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు. బుధవారం పోలవరం లోని స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూపరిమితికి మించి ఏ విధమైన పర్మిషన్ లేకుండా ఇసుక రీచ్ నుండి ఇసుక అక్రమంగా రవాణాచేసిన అనుమతులు లేకుండా నదీ పరివాహాక ప్రాంతాల్లో ఇసుకను తరలించే వారిపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామన్నారు.అక్రమ ఇసుక రవాణాను ఉక్కు పాదంతో అణిచివేస్తామన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ పట్టుబడితే కట్టిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతేకాకుండా గంజాయి, నాటు సారా మరే ఇతర మాదకద్రవ్యాలు రవాణా చేసిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి వారి గురించి మాకు తగిన సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లా మధుబాబు, ఎస్సై,ఎస్,ఎస్, ఎస్,పవన్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

